
గుంటూరు పశ్చిమ: 'ఇది మంచి ప్రభుత్వం' బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే మాధవి, టీడీపీ నేతలు

ప్రజల వద్దకు.. పాలకులు


గుంటూరు తూర్పు: ఎనిమిదో డివిజన్లో 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నసీర్


మేడికొండూరు మండలం కొర్రపాడులో కరపత్రాలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్


గుంటూరు రూరల్ మండలం గొర్లవారిపాలెంలో పోస్టర్లును ఆవిష్కరిస్తున్న బూర్ల రామాంజనేయులు, కూటమి నాయకులు


పొన్నూరు: కరపత్రాలను పంచిపెడుతున్న ఎమ్మెల్యే నరేంద్ర కుమార్ తదితరులు


గుంటూరు: అంకమ్మనగర్‌లో పర్యటిస్తున్న కలెక్టర్ నాగలక్ష్మి

- కోలాహలంగా.. ఇది మంచి ప్రభుత్వం
- తొలి రోజు ప్రజల నుంచి అనూహ్య స్పందన
- పంచాయతీలు, వార్డుల్లో ఉత్సాహంగా కార్యక్రమాలు
- పింఛన్ల పెంపు, అన్నక్యాంటీన్ల ఏర్పాటుపై హర్షాతిరేకాలు
- నియోజకవర్గాల్లో పాల్గొన్న ఎమ్మెల్యేలు
- సంక్షోభంలోనూ చంద్రబాబు వల్లే సంక్షేమం, అభివృద్ధి అన్న నేతలు

గుంటూరు, సెప్టెంబరు 20(ఆంధ్రజ్యోతి): మంచి చేశాం.. ప్రజల నుంచి మెప్పు పొందాం.. ఆ మంచిని చెప్పుకుందాం.. ప్రజల సమస్యలు తెలుసుకుందాం.. అంటూ ప్రజల వద్దకు పాలకులు వచ్చారు. ఇది మంచి ప్రభుత్వం పేరుతో.. ప్రజల హర్షాతిరేకాల మధ్య ఉత్సాహపూరిత వాతావరణంలో శుక్రవారం జిల్లా అంతటా కోలాహలంగా కార్యక్రమాలు జరిగాయి. ఈ నెల 26వ తేదీ వరకు జరిగే ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్యేలతో పాటు అధికారులు, కూటమి పార్టీల శ్రేణులు పాల్గొననున్నారు. వంద రోజుల కూటమి ప్రభుత్వ పాలనలో సాధించిన విజయాలు.. ప్రజాహిత.. సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించనున్నారు. తొలి రోజు శుక్రవారం ఆయా నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రారంభించి స్వయంగా పాల్గొన్నారు. రోజుకో గ్రామం, మున్సిపాల్టీలో ఒక వార్డు సందర్శించాలని ప్రభుత్వం ఎమ్మె ల్యేలకు సూచించింది. ఈ ప్రకారం గ్రామం, వార్డుల్లో అధికారులు, సచివాలయ ఉద్యోగులతో కలిసి ఎమ్మెల్యేలు ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం వందరోజుల పాలనలో అమలుచేసిన కార్యక్రమాల గురించి వివరిం చారు. ప్రభుత్వం అమలు చేసిన కార్యక్రమాలను వివరిస్తూ రూపొం దించిన కరపత్రాలు పంపిణీ చేసి, మన మంచి ప్రభుత్వం స్టిక్కర్లను అతికించారు. అనంతరం ఆయా ప్రాంతాల్లో ప్రజావేదిక నిర్వహించిన ఎమ్మెల్యేలు ప్రజల అభిప్రాయాలను, సమస్యలను తెలుసుకున్నారు. ఉత్సాహ వాతావరణంలో కార్యక్రమం ప్రారంభమైంది. తొలిరోజు కార్యక్ర మానికి ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. పింఛన్ పెంపుద లపై అవ్వాతాతలు ఆనందోత్సాహాలను వ్యక్తంచేశారు. పట్టణాల్లో నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్లలో కడుపు నింపుకుంటున్న పేదలు సీఎం చంద్రబాబును ప్రశంసించారు. ల్యాండ్ టైటలింగ్ యాక్ట్‌ను రద్దుపై రైతుల నుంచి హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. నిరుద్యోగుల కోసం మెగా డీఎస్సీ నిర్వహణపై యువత ఆనందాన్ని వ్యక్తం చేస్తోంది. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే లు ప్రజలకు భరోసా ఇచ్చారు. రానున్న రోజుల్లో ఇంకా అనేక సంక్షేమ పథకాలు అమలులోకి రానున్నాయని ప్రజలకు తెలిపారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు చేసిన మేలు గురించి వారం రోజులపాటు ఈ కార్యక్రమాల ద్వారా ప్రజాప్రతినిధులు, పార్టీల శ్రేణులు వివరించనున్నాయి.

- గుంటూరు అంకమ్మనగర్‌లో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో కలెక్టర్ నాగలక్ష్మి పాల్గొన్నారు. నగరపాలక సంస్థ అధికారులు, సచివాలయ ఉద్యోగులతో కలిసి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం 100 రోజుల పాలనలో అమలు చేసిన కార్యక్రమాలను తెలియజేశారు. అమలు చేసిన కార్యక్రమాలు వివరిస్తూ రూపొందించిన కరపత్రాలు ప్రజలకు పంపిణీ చేసి మన మంచి ప్రభుత్వం స్టిక్కర్లను అతికించారు.
- గుంటూరు పశ్చిమ నియోజకవర్గం 24వ డివిజన్ అంకమ్మనగర్‌లో ఎమ్మెల్యే గళ్లా మాధవి కార్యక్రమాన్ని ప్రారంభించారు. 'ఇది మంచి ప్రభుత్వం' బ్రోచర్‌ను ఆవిష్కరించారు. రాష్ట్రం రాతి యుగం నుంచి స్వర్ణయుగం దిశగా అడుగులు వేస్తోందని ఆమె చెప్పారు. తమది అసలైన ప్రజా ప్రభుత్వమని ప్రజలే చెప్పడం సంతోషంగా ఉందన్నారు.
- గుంటూరు తూర్పు నియోజకవర్గం 8వ డివిజన్లో ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ సభను నిర్వహించారు. అనంతరం ప్రజల్లోకి వెళ్లారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా ప్రభుత్వాన్ని నడుపుతున్నట్లు చెప్పారు. ప్రజలకు సంక్షేమ ఫలాలను కూటమి ప్రభుత్వం గతం కంటే మిన్నగా అందిస్తూ రాష్ట్రాన్ని, నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తోందని చెప్పారు.
- పొన్నూరులోని డీవీసీకాలనీలో ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్ నేతృత్వంలో కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రతిపక్షం ఇంకా అసత్యాల మీదే మనుగడ సాగిస్తోందన్నారు.
- మేడికొండూరు మండలం కొర్రపాడు గ్రామంలో జరిగిన 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమంలో ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ పాల్గొన్నారు. ఇంటింటికీ తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. రాజధానిని విధ్వంసం చేసి, రాష్ట్రాన్ని సర్వనాశనం చేయాలని చూసిన వైసీపీని తరిమికొట్టి, ప్రజా ప్రభుత్వాన్ని ఎన్నుకున్న ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.
- గుంటూరు రూరల్ మండలం గొర్లవారిపాలెంలో ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు కార్యక్రమాన్ని నిర్వహించారు. పేదల అభ్యున్నతే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు.అబద్ధాల మీదే వైసీపీ మనుగడ సాగిస్తోందన్నారు.
- మంగళగిరి శ్రీలక్ష్మీ నరసింహస్వామి ఆలయం వద్ద ఉన్న కల్యాణ మండపంలో 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమం అట్టహసంగా జరిగింది. మంగళగిరి- తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అలీమ్‌బాషా కార్యక్రమంలో పాల్గొన్నారు. మంత్రి లోకేశ్ కృషితో కార్పొరేషన్లో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయన్నారు. సమన్వయకర్త నందం అబద్దయ్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాకతో ప్రజల్లో అభద్రతా భావం తొలగిపోయిందన్నారు.
- తెనాలిలోని ఒకటి, రెండు, 31 వార్డులు, కొల్లిపర మండలంలోని పలు గ్రామాల్లో ఇది మంచి ప్రభుత్వం అని టీడీపీ నాయకులు ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంపిణీ చేశారు. రాష్ట్రంలోని ప్రజలకు భరోసాగా కూటమి ప్రభుత్వం నిలిచిందని మొదటి వంద రోజుల్లోనే ఇది మంచి ప్రభుత్వమని అందరిలో ఆనందం నింపిందని నేతలు తెలిపారు. ఇటీవల వచ్చిన వరదల్లో సమర్థంగా పనిచేసి ప్రభుత్వం ప్రజల మన్ననలందుకుని తెలిపారు. వంద రోజుల పాలనలో అనేక సంక్షేమ పథకాలను అమలు చేసి సీఎం చంద్రబాబు ఇది మంచి ప్రభుత్వం అని నిరూపించుకున్నారన్నారు. సంక్షోభంలోనూ సంక్షేమం అందించి, అభివృద్ధికి రెక్కలు తొడిగి మొదటి వంద రోజుల్లోనే ఇది మంచి ప్రభుత్వం అని ప్రజల నుంచి ప్రశంసలు అందుకుందన్నారు.





కూరగాయలు కొనలేం

అమాంతం పెరిగిపోయిన ధరలు

- దొండకాయలు, వంకాయలు కిలో రూ.60
- పెద్ద చిక్కుళ్లు రూ.100, బంగాళదుంప రూ.50
- రెండు వారాల్లో రూ.20 నుంచి రూ.30 వరకు పెరుగుదల
- వర్షాలకు పంట పోవడంతో ధరలు పెరిగాయంటోన్న వ్యాపారులు

గుంటూరు, సెప్టెంబరు 20: కూరగాయ ధరలు కొండెక్కాయి. ఏ కూరగాయలు కూడా కొనేస్థితిలో లేవు. కూరగాయల కోసం మార్కెట్‌కు వెళ్లిన ప్రజలు వాటి ధరలు చూసి కళ్లు తేలేస్తున్నారు. మార్కెట్లతో పాటు రైతు బజార్లలోనూ కూరగాయల ధరలు అధికంగానే ఉన్నాయి. కూరగాయల ధరలు మంటెక్కుస్తుండటంతో ప్రజలు అల్లాడిపోతున్నారు. కొన్ని కూరగాయల ధరలు సాధార ణంగా ఉంటే మరికొన్ని అమాంతం పెరిగిపోయాయి. ఇటీవల భారీ వర్షాలు, ముంచెత్తిన వరదలతో ఉమ్మడి గుంటూరు జిల్లా పరిధిలోని పలు ప్రాంతాల్లో కూరగాయ పంటలు నీట ముని గిపోయాయి. ఈ ప్రభావం వాటి ధరలపై పడింది. మొన్నటి వరకు కిలో రూ.30 నుంచి రూ.40 వరకు ఉండే దొండకాయ, వంకాయ ధరలు కూడా ప్రస్తుతం కిలో రూ.60కు చేరుకున్నాయి. ఇక మొన్నటి వరకు కిలో రూ.60 ధర పలికిన బెండకాయ ధర కాస్త దిగొచ్చి రూ.40 చేరుకుంది. పెద్ద మార్కెట్లోనే ధరలు ఇలా ఉంటే ఇక కాలనీల్లోని చిల్లర దుకాణాల్లో అంతకు మించి కిలోకు రూ.10 నుంచి రూ.15 వరకు పెంచి విక్రయిస్తున్నారు. ఇక పెద్ద చిక్కుళ్లు కాపు పెద్దగా లేదని కిలో రూ.100 విక్రయిస్తున్నారు. బంగాళదుంప కూడా కిలో రూ.50 వరకు పలుకుతుంది. రాష్ట్రంలో లభ్యత లేక పోవడంతో బెంగళూరు నుంచి దిగుమతి చేసుకోవడంతో క్యాలీ ఫ్లవర్ ఒక్కోటి రూ.50 నుంచి రూ.40 వరకు సైజును బట్టి విక్రయిస్తున్నారు. ఇక మార్కెటింగ్‌శాఖ నిర్వహించే రైతు బజార్లలో మాత్రం ధరలు కిలో రూ.30 నుంచి రూ.40 వర కు విక్రయిస్తున్నారు. అయితే అవి కూడా నాశిరకంగా ఉం టున్నాయన్న ఆరోపణలున్నాయి.

ఆకుకూరల ధరలూ అదుర్స్..

వర్షాలు, వరదలతో ఆకు కూరలు పొలాల్లోనే పాడయ్యాయి. దీంతో దిగుబడి లేక వాటి ధరలు కూడా అమాంతం పెరిగాయి. గొంగూర కట్ట రూ.10 ఉండగా తోట కూర, పాలకూర, చుక్కకూర కట్ట మార్కెట్లోనే రూ.10 నుంచి రూ.15 వరకు విక్రయిస్తున్నారు. కాలనీ ల్లోని దుకాణాల్లో కట్ట రూ.20కు విక్రయిస్తున్నారు. ఇక కొత్తి మీర కట్ట రూ.40 నుంచి రూ.50 వరకు విక్రయి స్తున్నా రు. మరికొన్ని రోజులు ఇవే ధరలు కొన సాగుతాయని వ్యాపారులు చెబుతున్నారు.

- 5 వేల మంది విద్యార్థుల్లో అయోమయం
- అంతర్గత పరీక్షల్లో 65 శాతంపైగా ఫెయిల్
- స్టేట్ బోర్డు పరీక్షలకు పంపాలని విద్యాశాఖ నిర్ణయం

సీబీఎస్ఈ శిక్షణ.. ఎస్ఎస్‌సీ పరీక్ష



గుంటూరు(విద్య), సెప్టెంబరు 20: గత ప్రభుత్వం ఆర్భాటంగా అమలు చేసిన సీబీఎస్ఈ విధానం ఆ విద్యార్థుల పాలిట శాపంగా మారింది. ఉమ్మడి గుంటూరు జిల్లాలో సుమారు 5 వేల మంది విద్యార్థుల పరిస్థితి ప్రస్తుతం అగమ్యగోచరంగా మారింది. ఇంతకాలం వారు సీబీఎస్ఈలో చదువుకున్నారు. తీరా పరీక్షలు మాత్రం స్టేట్‌బోర్డు (ఎస్ఎస్‌సీ)లో రాయాల్సి వస్తోంది. ఈ ఏడాది ప్రభుత్వ బడుల్లోని సీబీఎస్ఈ పదో తరగతి విద్యార్థులకు స్టేట్‌బోర్డు ఆధ్వర్యంలో పరీక్షలు నిర్వహించేలా విద్యాశాఖ సన్నద్ధం అవుతోంది. సరైన ప్రణాళిక, బోధన, ప్రమాణాలు పాటించక పోవడం.. ఉపాధ్యాయుల్లో కొరవడిన శిక్షణ వంటి అంశాలు సీబీఎస్ఈ విద్యార్థుల పాలిట శాపంగా మారింది. దీంతో వారు సీబీఎస్ఈలో చదివినా ఈ ఏడాది పరీక్షలకు హాజరుకాలేని దుస్థితి నెలకొంది. ఇటీవల నిర్వహించిన అంతర్గత పరీక్షల్లో 65 శాతంపైగా విద్యార్థులు ఫెయిల్ అయ్యారు. దీంతో సీబీఎస్ఈ పరీక్షలకు పంపకుండా వారిని స్టేట్‌బోర్డు పరీక్షలకు (ఎస్ఎస్‌సీ) పంపాలని నిర్ణయించారు. ఉమ్మడి జిల్లాలో గత వైసీపీ ప్రభుత్వం దాదాపు 35కిపైగా పాఠశాలల్లో సీబీఎస్ఈ బోధన ప్రవేశ పెట్టింది. ఆయా పాఠశాలల్లో ప్రస్తుతం పదిలో ఉన్న విద్యార్థులు 5 వేల మంది ఉన్నారని సమాచారం. ఈ విద్యార్థులు మార్చి, ఏప్రిల్ మాసాల్లో సెంట్రల్ బోర్డు ఆఫ్ సెంకడరీ ఎడ్యుకేషన్ (సీ బీ ఎ స్ ఈ) ఆధ్వర్యంలో జరిగే పరీక్షలు రాయాలి. అయితే విద్యార్థుల్ని ఆ దిశగా పరీక్షలకు సన్నద్ధం చేసిన దాఖలు దాదాపు శూన్యమనే చెప్పాలి. పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థుల్లో నైపుణ్యాలు పరిశీలించడానికి ఇటీవల పాఠశాల విద్యాశాఖ అంతర్గతంగా పరీక్షలు నిర్వహించింది. ఆంగ్లం, సైన్స్, సోషల్ స్టడీస్, గణితం విభాగాల్లో నిర్వహించిన పరీక్షల్లో విద్యార్థుల ప్రతిభ చూసి అధికారులు నివ్వెరపోయారు. 65 శాతం మంది విద్యార్థులు నైపుణ్య పరీక్షలో ఫెయిల్ అయ్యారు. ఈ విద్యార్థులను సీబీఎస్ఈ విధానంలో జరిగే పరీక్షలకు పంపితే భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని అధికారుల్లో ఆందోళన నెలకొంది. ఈ క్రమంలో రాష్ట్ర స్థాయిలో జరిగే ఎస్ఎస్‌సీ పరీక్షలకు వారిని సన్నద్ధం చేయాలని అధికారులు నిర్ణయించారు.

పాత తెలుగా? కొత్త తెలుగా?

పరీక్షల విషయం ఇలా ఉంటే తెలుగు పేపర్ సమస్యగా మారనుంది. ప్రస్తుతం రాష్ట్ర పరీక్షలకు సిద్ధమయ్యేవారు కొత్త తెలుగు పుస్తకంతో పరీక్షలకు సన్నద్ధమవుతుండగా, సీబీఎస్ఈ వారు మాత్రం పాత తెలుగు టెస్టుబుక్‌తో పరీక్షలకు సిద్ధమయ్యారు. తాజాగా వీరంతా స్టేట్‌బోర్డు పరీక్షకు హాజరుకానున్న నేపథ్యంలో వారికి పాత తెలుగు పుస్తకం నుంచి ప్రశ్నాపత్రం ఇస్తారా? లేక కొత్త తెలుగు పాఠ్యపుస్తకం నుంచి ప్రశ్నాపత్రం ఇస్తారా అన్నది తేలాల్సి ఉంది.

మిర్చియార్డుకు ఎన్టీఆర్ పేరు తొలగింపు

- వైసీపీ హయాంలో తక్ పట్టీ పుస్తకాలపై అగ్రికల్చర్ మార్కెట్ పేరు మాత్రమే ముద్రణ



గ్రీన్‌గ్రేస్ అక్రమాలపై చర్చకు సిద్ధం

- ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్

6లో..

అక్రమ మైనింగ్‌పై విజిలెన్స్

- సీబీఐకి అందిన ఫిర్యాదుపై ప్రభుత్వ స్పందన
- ఇప్పటికే వీరనాయకునిపాలెంలో మైనింగ్‌పై హైకోర్టులో కేసు



గుంటూరు, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): పొన్నూరు నియోజకవర్గం చేబ్రోలు మండలం వీరనాయకునిపాలెంలో జరిగిన అక్రమ గ్రావెల్ మైనింగ్‌పై ఉన్నతస్థాయి విచారణ జరుగుతున్నది. ఇప్పటికే ప్రభుదాసు అనే వ్యక్తి ఏపీ హైకోర్టులో దాఖలు చేసిన రిట్ పిటీషన్(పిల్)పై విచారణ కొనసాగుతుండగా మరోవైపు సీబీఐకి అందిన ఫిర్యాదుపై ప్రభుత్వం వైపు నుంచి చర్యలు చేపట్టాలని ఆ శాఖ జీఏడీకి లేఖ రాసింది. దీనిపై జీఏడీ స్పందించి విచారణ బాధ్యతలను విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగానికి కేటాయించింది. ఈ నేపథ్యంలో నిందితులపై ఎలాంటి చర్యలు తీసుకుంటారోనన్న ఉత్కంఠ నెలకొన్నది. వీరనాయకునిపాలెంలోని సర్వే నెంబర్లు 370, 371, 494, 498, 499, 501, 638, 639లలో దాదాపుగా 60 ఎకరాల్లో నిబంధనలకు విరుద్ధంగా అక్రమ మైనింగ్ చేపట్టారని ఏపీ హైకోర్టు న్యాయవాది నర్రా శ్రీనివాసరావు ద్వారా ప్రభుదాసు అనే వ్యక్తి ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. ఇది ప్రస్తుతం హియరింగ్ దశలో ఉన్నది. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న వారు అఫిడవిట్‌లు సమర్పిస్తున్నారు. దీంతో గత ఆగస్టు తర్వాత కేసు విచారణ జరిపిన హైకోర్టు నవంబరుకు వాయిదా వేసింది. ప్రధానంగా మైనింగ్ శాఖ నుంచి కేవలం 2.86 ఎకరాలకు మాత్రమే అనుమతులు తీసుకుని 60 ఎకరాల్లో తవ్వినట్లు పిటీషనర్ ఆరోపించారు. దీనిపై కేంద్ర, రాష్ట్ర నిఘా సంస్థలకు కూడా ఫిర్యాదు చేశారు. కాగా ఇటీవలే విజిలెన్స్ డైరెక్టర్ జనరల్ హరీష్‌కుమార్ గుప్తా నుంచి అందిన ఆదేశాల మేరకు జిల్లా అధికారులు వీరనాయకునిపాలెంలో జరిగిన అక్రమ మైనింగ్‌ని రహస్యంగా పరిశీలించారు. ఈ సందర్భంగా చేబ్రోలు తహసీల్దార్ కార్యాలయానికి కూడా వెళ్లి కొన్ని రికార్డులను స్వాధీనం చేసుకున్నారు. మైనింగ్ జరిగిన గుంతల్లో ప్రస్తుతం వరదనీరు నిలిచి ఉన్నది. దీంతో ఎంత లోతు మేరకు గ్రావెల్ తవ్వారానేది నిర్ధారించాల్సి ఉన్నది. అయితే ఎలాంటి అనుమతులు లేని సర్వే నెంబర్లలో గ్రావెల్ తవ్వకాలు జరిగి ఉండటాన్ని గుర్తించి ఆ మేరకు వివరాలు నమోదు చేసుకుని డీజీ కార్యాలయానికి పంపించారు. ఈ అక్రమ తవ్వకాలన్నీ అప్పటి వైసీపీ నేత కనుసన్నల్లోనే జరిగాయి. దీనిపై ప్రస్తుత ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్ అలుపెరగని పోరాటమే చేశారు. ఇదిలావుంటే వైసీపీ నేతకు అన్ని వైపుల నుంచి ఉచ్చు బిగుస్తుండటంతో ఆయన ఆ పార్టీకి రాజీనామా చేసి జనసేనలో చేరేందుకు సిద్ధమయ్యారని తెలిసింది. అయితే రూ.వందల కోట్ల అవినీతి ఆరోపణలు ఆయనపై ఉండటంతో జనసేన అధినేత నుంచి పార్టీలో చేరికపై సానుకూల స్పందన రాలేదని సమాచారం.

గ్రీన్ గ్రేస్ అక్రమాలపై చర్చకు సిద్ధం

● ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర

పొన్నూరుటౌన్, సెప్టెంబరు 20: వైసీపీ నాయకుడు అంబటి మురళీకృష్ణ గ్రీన్ గ్రేస్ అక్రమ నిర్మాణాలపై చర్చకు ఎక్కడికి రమ్మన్నా తాను సిద్ధమేనని ఎమ్మెల్యే, సంగం డెయిరీ చైర్మన్ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ స్పష్టం చేశారు. శుక్రవారం పొన్నూరు పట్టణంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఎమ్మెల్యే నరేంద్ర కుమార్ మాట్లాడుతూ గ్రీన్ గ్రేస్ అక్రమ కట్టడాల విషయంలో తాను చేసిన ఆరోపణలకు సంబంధించి తన వద్ద అన్ని ఆధారాలు ఉన్నాయన్నారు. అంబటి మురళి ఏంచేసినా ఎదుర్కొవటానికి సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. వైసీపీ హయాంలో అధికారాన్ని అడ్డంపెట్టుకుని గుంటూరు పట్టణంలో కోట్లాది రూపాయల విలువ చేసే భజరంగ్ జూట్ మిల్లుకు సంబంధించిన 5.17 ఎకరాల భూమిని అప్పనంగా కొట్టేశారని ఆరోపించారు. భూ యజమానులను బెదిరించి తక్కువ ధరకు భూములు చేజిక్కించుకున్నారని ఆరోపించారు. 500 పైబడిన ఫ్లాట్లు ఉన్న ఈ నిర్మాణాల్లో ల్యాండ్ ఓనర్స్‌కు కేవలం 87 ఫ్లాట్లే ఇచ్చేలా అగ్రిమెంట్ జరిగిందన్నారు. భూమి డెవలప్‌మెంట్‌కు ఇస్తే ఫిఫ్టీ ఫిఫ్టీ దామాష ప్రకారం ఫ్లాట్లు దక్కుతాయని ప్రజలందరికీ తెలుసన్నారు. కేవలం అధికారాన్ని అడ్డంపెటుకుని ఈ ప్రాజెక్ట్‌ను చేజిక్కించుకున్నారని ధ్వజమెత్తారు. భవన నిర్మాణాలకు సంబంధించి అనుమతులపై కూడా విచారణ జరపాలని కోరుతున్నామన్నారు. అధికారుల తప్పిదాలతో ప్రాజెక్ట్ నిర్మాణం జరుగుతుందన్నారు. తనకు తెలిసి నిర్మాణాలపై స్టాప్ ఆర్డర్ ఉన్నప్పటికీ నిర్మాణాలు కొనసాగించటం అనుమానాలకు తావిస్తుందన్నారు. అంబటి మురళి చూపిస్తున్న అనుమతులు ఒక టవర్‌కు సంబంధించేనన్ని, మిగిలిన నిర్మాణాలకు అనుమతులు లేవన్నారు. అధికారాన్ని అడ్డంపెట్టుకుని ప్రభుత్వ ఉద్యోగులతో అడ్డగోలుగా సంతకాలు పెట్టించుకున్నట్లు స్పష్టం అవుతుందన్నారు. గ్రీన్ గ్రేస్ అక్రమ నిర్మాణాలను నిరూపించటానికి తాను సిద్ధంగా ఉన్నానని నరేంద్ర కుమార్ సవాల్ విసిరారు. తనవి రాజకీయ ఆరోపణలు కావని, 500 పైబడిన వినియోగదారుల ప్రయోజనాలే లక్ష్యంగా పోరాడుతున్నట్లు నరేంద్ర కుమార్ స్పష్టం చేశారు.

మిర్చియార్డుకు ఎన్టీఆర్ పేరును విస్మరించారు

● వైసీపీ పాలనలో తొలగింపు
● తక్ పట్టీ పుస్తకాలపై అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ పేరు మాత్రమే ముద్రణ

గుంటూరు, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): రైతులకు ఎన్టీఆర్ చేసిన సేవలకు గుర్తింపుగా మిర్చియార్డుకు గత టీడీపీ ప్రభుత్వం శ్రీనందమూరి తారక రామారావు మార్కెట్ యార్డు, గుంటూరు అని పేరు మార్చగా వైసీపీ ప్రభుత్వ హయాంలో దీనిని అమలు చేయలేదు. ఎన్టీఆర్ పేరు ఎక్కడా పరిపాలన వ్యవహారాల్లో కనిపించకుండా చేశారు. రైతు, కమీషన్ ఏజెంట్ అమ్మకం (తక్ పట్టీ) పుస్తకాలపై కేవలం అగ్రికల్చరల్ మార్కెట్ కమిటీ, గుంటూరు అని మాత్రమే ముద్రించి పంపిణీ చేశారు. దీనిపై ఎన్టీఆర్ అభిమానులు ప్రశ్నించినా మిర్చియార్డు యంత్రాంగం ఎలాంటి చర్యలు చేపట్టలేదు. రికార్డులలో ఒక పేరు, తక్ పట్టీ పుస్తకాలపై మరో పేరు ఉన్న నేపథ్యంలో జీఎస్టీ అధికారులు పట్టుకుంటే తమకు ఇబ్బందులు తలెత్తుతాయని వ్యాపారస్థులు వాపోతున్నారు.

2017లో జీవో జారీ..

2017 ఏప్రిల్ 19వ తేదీ వరకు మిర్చియార్డు పేరు అగ్రికల్చరల్ మార్కెట్ కమిటీ, గుంటూరు అని ఉండేది. అప్పటి యార్డు పాలకవర్గం ఒక తీర్మానాన్ని ఆమోదించింది. ఎన్టీఆర్ పేరుని చేర్చాలని ప్రతిపాదించగా మార్కెటింగ్ శాఖ ఆమోదం తెలిపి జీవో ఆర్‌టీ నంబరు. 243ని ఆ ఏడాది ఏప్రిల్ 20న జారీ చేసింది. దాని ప్రకారం ఆ రోజు నుంచే శ్రీనందమూరి తారక రామారావు మార్కెట్ యార్డు, గుంటూరుగా రికార్డులలో మారిపోయింది.



ఎన్టీఆర్ పేరు లేకుండా వ్యవసాయ మార్కెట్ కమిటీ ముద్రించిన తక్ పట్టీ పుస్తకాలు

అప్పట్లో యార్డు ముఖద్వారం వద్ద బోర్డులు కూడా ఏర్పాటు చేశారు. అలానే పరిపాలన వ్యవహారాల్లోనూ ఈ పేరునే వినియోగించేవారు. ఎప్పుడైతే 2019లో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి కొత్త పాలకవర్గాన్ని ఏర్పాటు చేసిందో అప్పటి నుంచి ఎన్టీఆర్ పేరుని తొలగించేసింది. ఎన్టీఆర్ పేరు ఎక్కడా కనపడకూడదన్నట్లుగా ఆఖరికి బిల్లు పుస్తకాలపైనా తీసేసింది.

వినియోగంలో మార్చేశారు..

నేటికీ మిర్చియార్డుకు ఎన్టీఆర్ పేరుతో జారీ చేసిన ఉత్తర్వులు యథాతథంగా అమల్లో ఉన్నాయి. వైసీపీ ప్రభుత్వంలో ఎలాంటి సవరణ ఉత్తర్వులు కూడా విడుదల కాలేదు. అయినప్పటికీ వినియోగంలో పేరు మార్చేశారు. ఇప్పటి వరకు జీఎస్టీ అధికారులు ఎలాంటి అభ్యంతరం పెట్టకపోవడం వలన మిర్చి లావాదేవీలు సాఫీగా సాగిపోతున్నాయి. లేకుంటే పరిపాలన పరంగా తాము ఎన్నో సమస్యలను ఎదుర్కోవాల్సి వచ్చేదని వ్యాపారస్థులు చెబుతున్నారు. ఇకనైనా జీవో ప్రకారం ఎన్టీఆర్ పేరుని అన్ని స్థాయిల్లో అమలుకు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

నేడు వీఐటీకి గవర్నర్ రాక

తుళ్లూరు, సెప్టెంబరు 20: మండల పరిధిలోని ఐనోలు రెవెన్యూలో ఉన్న వీఐటీ -ఏపీ అమరావతి విశ్వవిద్యాలయానికి ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్ శనివారం రానున్నారు. వీఐటీ స్నాతకోత్సవ కార్యక్రమానికి గౌరవ అతిథిగా వీఐటీ యాజమాన్య ఆహ్వానం మేరకు ఉదయం 10 గంటలకు హాజరు కానున్నారు. సభలో ఆయన ప్రసంగిస్తారు.

సీబీఐ ప్రత్యేక ప్రాసిక్యూటర్‌గా శ్రావణ్ కుమార్



గుంటూరు (లీగల్), సెప్టెంబరు 20: గుంటూరుకు చెందిన సీనియర్ న్యాయవాది మన్నవ శ్రావణ్ కుమార్‌ను ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో సీబీఐకి సంబంధించిన కేసులను విచారించేందుకు ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియమిస్తూ ఆ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర హైకోర్టులో ఇప్పటి వరకు ఆ శాఖకు సంబంధించిన పెండింగ్ కేసుల విషయమై చర్చించేందుకుగానూ వెంటనే విశాఖపట్నం కార్యాలయానికి రావాల్సిందిగా ఆయనకు ఆదేశాలు జారీ చేశారు. శ్రావణ్ కుమార్ గుంటూరు కేంద్రంగా గత 3 దశాబ్దాలకుపైగా సీనియర్ న్యాయవాదిగా కొనసాగుతున్నారు. పలు బ్యాంకులు, ప్రభుత్వ రంగ సంస్థలకు న్యాయ సలహాదారుగా పనిచేస్తున్నారు.

విజయవాడ మార్గంలో పలు రైళ్ల రద్దు

గుంటూరు, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మెయిన్‌టెనెన్స్ వర్కులు కారణంగా విజయవాడ మార్గంలో పలు రైళ్లను రద్దు చేసినట్లు దక్షిణ మధ్య రైల్వే సీపీఆర్‌వో ఎ.శ్రీధర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 29వ తేదీన నంబరు 22708 తిరుపతి - విశాఖపట్నం, 30న నంబరు 22707 విశాఖపట్నం - తిరుపతి, నంబరు 22701 విశాఖపట్నం - గుంటూరు ఉదయ్ ఎక్స్‌ప్రెస్, నంబరు 22702 గుంటూరు - విశాఖపట్నం ఉదయ్ ఎక్స్‌ప్రెస్, ఈ నెల 29, 30 తేదీల్లో నంబరు 17239 గుంటూరు - విశాఖపట్నం సింహాద్రి, ఈ నెల 30, అక్టోబరు 1వ తేదీల్లో నంబరు 17240 విశాఖపట్నం - గుంటూరు సింహాద్రి ఎక్స్‌ప్రెస్‌లను రద్దు చేసినట్లు తెలిపారు.

లడ్డూ ప్రసాదాలను అపవిత్రం చేసిన ద్రోహులను కఠినంగా శిక్షించాలి

దుగ్గిరాల, సెప్టెంబరు 20: హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా పవిత్ర తిరుమల లడ్డూ ప్రసాదాలను అపవిత్రం చేసిన ద్రోహులను కఠినంగా శిక్షించాలని దుగ్గిరాల గ్రామ తెదేపా నాయకులు పేర్కొన్నారు. తిరుమలలో జరిగిన అపవిత్ర కార్యక్రమాలకు గత వైసీపీ ప్రభుత్వమే కారణమని పేర్కొంటూ మాజీ సీఎం జగన్మోహనరెడ్డి, టీటీడీ మాజీ చైర్మన్ వై.వి. సుబ్బారెడ్డి దిష్టిబొమ్మలను శుక్రవారం దహనం చేశారు. మండలకేంద్రం దుగ్గిరాలలోని శివాలయం సెంటర్లో జరిగిన దిష్టిబొమ్మల దహనం సందర్భంగా మంగళగిరి నియోజకవర్గ టీఎన్‌యూఎఫ్ అధ్యక్షుడు వల్లూరు నరసింహారావు మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది మంది భక్తుల మనోభావాలను దెబ్బతీసిన బాధ్యులందరిపైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బీజేపీ నాయకులు, టీటీడీ ధార్మిక మండలి సభ్యులు చుండూరు ఉమామహేశ్వరరావు, పసుపులేటి గణేష్ మాట్లాడుతూ కలియుగదైవం వెంకటేశ్వరస్వామి భక్తుల మనోభావాలను దెబ్బతీసిన వారిని ఉరి తీయడమే సమంజసం అన్నారు. తెలుగు యువత మండల అధ్యక్షుడు


దుగ్గిరాల శివాలయం సెంటర్లో మాజీ సీఎం జగన్మోహనరెడ్డి, టీటీడీ మాజీ చైర్మన్ సుబ్బారెడ్డి దిష్టిబొమ్మల దహనంలో కూటమి నాయకులు

దేవరపల్లి చంటి, నక్కా చిరంజీవి, పసుపులేటి రవియాదవ్, దోస్త్ సభ్యులు గద్దె శ్రీనివాస్, నూకతోటి రవి, పేర్లి వంశీ, లాలూ నాయక్, లక్ష్మానాయక్, చింతమనేని మహేష్, నవీన్ గౌడ్, వీరంకి నాగేశ్వరరావు, ప్రసాద్, లియాఖత్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ క్యారమ్ పోటీలకు జిల్లా క్రీడాకారిణులు


క్రీడాకారులను అభినందిస్తున్న అబ్దుల్ జలీల్

గుంటూరు(తూర్పు), సెప్టెంబరు 20: విజయవాడలో ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో ఇటీవల జరిగిన రాష్ట్ర స్థాయి యూత్ క్యారమ్స్ పోటీల్లో జిల్లాకు చెందిన బీనవ్య, జీ.ముయూఖలు వరుసగా బంగారు, రజత పతకాలు సాధించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆంధ్ర రాష్ట్ర క్యారమ్ సంఘ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డాక్టర్ నీరజ్‌కుమార్, షేక్ అబ్దుల్ జలీల్, సంఘ చీఫ్ ప్యాట్రన్ యాంగటి దుర్గారావులు క్రీడాకారులను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ నెల 23 నుంచి 26 వరకు గ్వాలియర్‌లో జరిగే 49వ జాతీయ క్యారమ్స్ పోటీల్లో వీళ్లిద్దరూ ఏపీ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా ఆయన రాష్ట్రానికి మరిన్ని పతకాలు సాధించాలని ఆకాంక్షించారు.

వరల్డ్‌టాప్ శాస్త్రవేత్తల్లో విజ్ఞాన్ అధ్యాపకులకు చోటు

గుంటూరు(విద్య),సెప్టెంబరు 20: చేబ్రోలు మండలం వడ్లమూడిలోని విజ్ఞాన్ విశ్వవిద్యాలయానికి చెందిన ఆరుగురు అధ్యాపకులు వరల్డ్ టాప్ శాస్త్రవేత్తల్లో చోటు సాధించారని వీసీ ఆచార్య పి.నాగభూషణ్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అమెరికాలోని కాలిఫోర్నియా ప్రాంతంలోని స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ ఈ మేరకు నిర్వహించిన సర్వేలో తమ అధ్యాపకులు 2శాతం మంది ఉన్నారని వివరించారు. విజ్ఞాన్ యూనివర్సిటీలోని డిపార్టుమెంట్ ఆఫ్ బయోటెక్నాలజీకి చెందిన ఆచార్య అంబటి రంగారావు, డాక్టర్ కె.చంద్రశేఖర్, మెకానికల్ విభాగానికి చెందిన ఆచార్య కె.వెంకటరావు, ఫార్మసీ విభాగానికి చెందిన డాక్టర్ రుద్రపాల్ మిథున్, అడ్వాన్స్ సీఎస్ఈ విభాగానికి చెందిన డాక్టర్ జ్యోత్స్నాదేవి, కెమికల్ విభాగానికి చెందిన ఆచార్య టి.సుబ్బయ్య తదితరులు ఉన్నారని తెలిపారు. అధ్యాపకులకు సంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య అభినందించారు.


అధ్యాపకుల్ని అభినందిస్తున్న డాక్టర్ లావు రత్తయ్య

25 నుంచి అండర్ -19 విద్యార్థుల క్రీడా పోటీల ఎంపికలు

గుంటూరు(విద్య),సెప్టెంబరు 20: జూనియర్ కళాశాలల్లో చదివే విద్యార్థులకు క్రీడా పోటీల ఎంపిక ఈ నెల 25 నుంచి నిర్వహిస్తున్నట్లు స్కూల్‌గేమ్ సమాఖ్య కార్యదర్శి జీ. నరసింహారావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 25న సాఫ్ట్‌బాల్, బేస్ బాల్ ఎంపికలు పిట్టలవానిపాలెంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, 26న రగ్బీ, సెపక్ టక్ర ఎంపికలు జడ్పీ స్కూల్ నందిగామ (సత్తెనపల్లి రూరల్)లో, 27న ఖోఖో ఎంపికలు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల కళాశాల(అమరావతి)లో జరుగుతాయని పేర్కొన్నారు. ఆయా ఎంపికల్లో పాల్గొనే విద్యార్థినీవిద్యార్థులు 2006 జనవరి 1వ తేదీ తర్వాత పుట్టిన వారై ఉండాలని, ప్రిన్సిపల్ సంతకం చేసిన పది మార్కుల జాబితా జిరాక్స్ తప్పనిసరిగా తీసుకుని పోటీలకు హాజరుకావాలని ఈ సందర్భంగా సూచించారు.

క్వారీ గుంతలో పడి బాలుడు మృతి

తుళ్లూరు, సెప్టెంబరు 20: అనంతవరంలో బాలుడు మృతి చెందిన సంఘటన శుక్రవారం జరిగింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం అనంతవరం కొండ వెనక క్వారీ గుంతలో పడి కొర్రా అనిల్ (16) మృతి చెందాడు. మధ్యాహ్నం గేదెలను తోలుకొని వెళ్లాడు. నీటి క్వారీ గుంతలో అవి దిగటంతో బాలుడు కూడా అందులో దిగాడు. లోతులోకి వెళ్లి మృతి చెందాడు. స్థానిక పాఠశాలలో 9వ తరగతి అనిల్ చదువుకుంటున్నాడు. తండ్రి శ్రీనివాసరావుకు ఒక్కడే కుమారుడు. సంఘటనపై పోలీసులకు ఎటువంటి ఫిర్యాదు అందలేదు.

వయోవృద్ధులకు అవసరమైన పరికరాలు అందజేయాలి

● జాయింట్ కలెక్టర్ భార్గవ్ తేజ


వికలాంగులు, సీనియర్ సిటిజన్స్ కమిటీ సమావేశంలో జేసీ భార్గవ్ తేజ

గుంటూరు సిటీ, సెప్టెంబరు 20: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 100 రోజుల కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వయోవృద్ధులకు అవసరమైన పరికరాలు అందజేయాలని జాయింట్ కలెక్టర్ భార్గవ్ తేజ రెవిన్యూ డివిజనల్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా స్థాయి వికలాంగులు, సీనియర్ సిటిజన్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ వయోవృద్ధులకు అవసరమైన వీల్ చైర్స్, హియరింగ్ మెషిన్లు, చేతికర్రలు త్వరితగతిన అందజేయాలని ఆదేశించారు. అన్ని వృద్ధాశ్రమాలు తనిఖీ చేసి నిబంధనలకు విరుద్ధంగా ఉన్న వాటిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ విభిన్న ప్రతిభావంతుల వసతి గృహంలో ఇంటర్, ఆపై తరగతులు చదువుతున్న విద్యార్థులను జాయిన్ చేయడానికి చర్యలు తీసుకోవాల్సిందిగా జిల్లా విద్యాశాఖాధికారికి సూచించారు. ఈ సమావేశంలో పలు శాఖలకు చెందిన జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

రైల్వే డీఎస్పీగా అక్కేశ్వరరావు బాధ్యతల స్వీకరణ



గుంటూరు, సెప్టెంబరు 20: గుంటూరు రైల్వే డీఎస్పీగా పి.అక్కేశ్వరరావును నియమించారు. ఈ మేరకు శుక్రవారం ఆయన గుంటూరు రైల్వే స్టేషన్‌లోని జీఆర్‌పి స్టేషన్లో బాధ్యతలు స్వీకరించారు. గతంలో సీఐగా ఆయన ప్రకాశం, నెల్లూరు, గుంటూరు జిల్లాల్లో పనిచేశారు నగరంలో ట్రాఫిక్ సీఐగా కూడా కొంతకాలం విధులు నిర్వహించారు. బాధ్యతలు స్వీకరించిన డీఎస్పీ అక్కేశ్వరరావును ఆర్పి ఎస్‌ఐలు రమేష్ (గుంటూరు), వెంకటాద్రి (తెనాలి), సరస్వతి (బాపట్ల), సుబ్బారావు (నరసరావుపేట), శ్రీనివాసరావు నాయక్ (నడికుడి), ఆర్‌పిఎఫ్ సిబ్బంది పుష్పగుచ్ఛాలు అందించి అభినందనలు తెలిపారు.

పొలాల్లో జంట ఆత్మహత్యాయత్నం

● మహిళ మృతి, పురుషుడి పరిస్థితి విషమం

చేబ్రోలు, సెప్టెంబరు 20: నారాకోడూరు శివారులోని పంట పొలాల్లో గుర్తుతెలియని జంట ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. చేబ్రోలు పోలీసుల కథనం ప్రకారం నారాకోడూరు శివారు పంట పొలాల్లో పురుషుడు, మహిళ పురుగు మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారని స్థానికులు సమాచారం ఇచ్చారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకునే సరికి మహిళ మృతి చెందింది. పురుషుడి పరిస్థితి విషమంగా ఉండటంతో 108 వాహనం ద్వారా గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన వారి వివరాలు తెలియరాలేదు. కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ప్రకాశం బ్యారేజి దిగువకు 14,400 క్యూసెక్కులు

తాడేపల్లి టౌన్, సెప్టెంబరు 20: ఎగువన ప్రాజెక్టుల నుంచి నీటిని విడుదల చేస్తుండడంతో ప్రకాశం బ్యారేజి వద్ద వరద ఉధృతి కొనసాగుతోంది. ఎగువన ఉన్న పులిచింతల ప్రాజెక్టు ప్రధాన వాగుల నుంచి 29వేల క్యూసెక్కుల వరద నీరు శుక్రవారం ప్రకాశం బ్యారేజి వద్దకు చేరుతున్నట్లు నీటిపారుదల శాఖ జేఈ దినేష్ తెలిపారు. బ్యారేజి రిజర్వాయర్‌లో 11.8 అడుగుల నీటిమట్టం కొనసాగుతుండగా 20 గేట్లను 1 అడుగు మేర ఎత్తి 14,400 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. తూర్పు, పశ్చిమ డెల్టా కాలువలకు 14,605 క్యూసెక్కుల నీటిని వదులుతున్నట్లు జేఈ తెలిపారు.

నాగార్జున సాగర్ నీటి సమాచారం

మాచర్ల రూరల్, సెప్టెంబరు 20: నాగార్జున సాగర్ జలాశయం నీటిమట్టం శుక్రవారం నాటికి 589.80 అడుగులు ఉంది. ఇది 311.44 టీఎంసీలకు సమానం. కుడి కాలువ ద్వారా 10,633 క్యూసెక్కులు, ఎడమ కాలువ ద్వారా 5510 క్యూసెక్కులు, ప్రధాన జలవిద్యుత్ కేంద్రం ద్వారా 27,973 క్యూసెక్కులు, ఎస్ఎల్‌బీసీ ద్వారా 1800 క్యూసెక్కులు, ఎల్ఎల్‌సీ ద్వారా 600 క్యూసెక్కులు, మొత్తం ఔట్‌ఫ్లో వాటర్‌గా 46,516 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం నుంచి నాగార్జున సాగర్‌కు ఇన్‌ఫ్లో వాటర్‌గా 46,516 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది.

పులిచింతల సమాచారం

అచ్చంపేట, సెప్టెంబరు 20 : పులిచింతల ప్రాజెక్టులో శుక్రవారం 42.16 టీఎంసీల నీటి నిల్వ ఉన్నట్టు పులిచింతల ప్రాజెక్టు ఏఈ రాజు తెలిపారు. ఎగువ నుంచి 28,792 క్యూసెక్కుల నీరు ప్రాజెక్టుకు చేరుతుంది. ప్రాజెక్టు వద్ద 33,640 క్యూసెక్కుల నీరు దిగువ కృష్ణకు విడుదల అవుతుండగా దీనిలో 16వేల క్యూసెక్కుల నీరు పవర్ జనరేషన్ ద్వారాను, మిగిలినవి ఒక గేటు ద్వారా దిగువ కృష్ణకు విడుదల చేస్తున్నారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర


● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.5.50 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్	121. 129.140
చికెన్ విత్ స్కిన్	228.00
చికెన్ స్కిన్ లెస్	238.00

వరద బాధితులకు ఆర్థిక చేయూత



చెక్కును సీఎం చంద్రబాబు నాయుడుకు అందజేస్తున్న డాక్టర్ నెల్లూరి రమేష్, పూనాటి శ్రీనివాసరావు

నార్త్ ఈస్ట్ లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు విరాళం

గుంటూరు(తూర్పు), సెప్టెంబరు 20: వరద బాధితులకు నార్త్ ఈస్ట్ లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఆర్థిక చేయూతనిచ్చారు. గురువారం ఉండవల్లిలోని నివాసంలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్‌కు గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అహమద్ చేతుల మీదగా రూ.5 లక్షల చెక్కును అందజేశారు. కష్టాల్లో ఉన్నవారిని ఆదుకునేందుకు తమవంతు సాయం అందించిన అసోసియేషన్ సభ్యులను నారా లోకేశ్ ప్రత్యేకంగా



నారా లోకేశ్‌కు చెక్కు అందజేస్తున్న నసీర్ అహమద్, లారీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు


మంత్రి నారా లోకేశ్‌కు చెక్కు అందజేస్తున్న ప్రియదర్శినీ విద్యాసంస్థల సిబ్బంది

అభినందించారు. లారీ యజమానులు, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రియదర్శినీ విద్యాసంస్థల ఆధ్వర్యంలో..

దుగ్గిరాల, సెప్టెంబరు 20: వరద బాధితుల సహాయార్థం దుగ్గిరాల మండలం, చింతలపూడిలోని ప్రియదర్శినీ విద్యాసంస్థల సిబ్బంది ఒక రోజు వేతనం రూ.2లక్షల చెక్కును రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్‌ను కలిసి ముఖ్యమంత్రి సహాయ నిధికి శుక్రవారం అందించారు. చైర్మన్ చందు రామారావు, సెక్రటరీ విజయలక్ష్మి, ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు పాల్గొన్నారు.

దాతృత్వాన్ని చాటుకున్న పమిడిపాడు..

నరసరావుపేట టౌన్, సెప్టెంబరు 20: వరద బాధితులను ఆదుకునేందుకు నరసరావుపేట మండలం పమిడిపాడు ప్రజలు కుల, మత, పార్టీలకు అతీతంగా స్పందించి దాతృత్వాన్ని చాటుకున్నారు. కార్యక్రమాన్ని డాక్టర్ నెల్లూరి రమేష్ బాబు సంకల్పించగా, రొంపిచర్ల ఆంజనేయులు ప్రోత్సాహంతో పూనాటి శ్రీనివాసరావు, నలమాల పూర్ణచంద్రరావు, నలమాల బాజీ, పోపూరి శ్రీను, జుజ్జూరి సాంబయ్య, సహకారంతో రూ.5 లక్షలు సేకరించారు. రూ.5 లక్షల చెక్కును ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు వెలగపూడి సచివాలయంలో కలిసి ఇచ్చామని పూనాటి శ్రీనివాసరావు శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా పమిడిపాడు ప్రజలకు ముఖ్యమంత్రి ధన్యవాదాలు తెలియజేశారు.

49,041 మిర్చి టిక్కీల అమ్మకం

గుంటూరు, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): మిర్చియార్డుకు శుక్రవారం 43,733 మిర్చి టిక్కీలు విక్రయానికి రాగా ముందురోజు నిల్వ ఉన్న వాటితో కలిపి 49,041 అమ్మకం జరిగినట్లు గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉన్నతశ్రేణి కార్యదర్శి ఐ వెంకటేశ్వరరెడ్డి తెలిపారు. ఇంకా యార్డు ఆవరణలో 18,151 మిర్చి టిక్కీలు నిల్వ ఉన్నట్లు పేర్కొన్నారు. వివిధ రకాల మిరపకాయలకు ధరలు ఈ కింది విధంగా నమోదయ్యాయి.

వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర	వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర
నాన్ ఏసీ కామన్ వెరైటీ			ఏసీ కామన్ వెరైటీ		
334	8000	16000	334	9000	16000
నెంబరు. 5	14500	15500	నెంబరు. 5	--	--
273	11200	11200	273	12500	12500
341	8800	11500	341	10000	17000
4884	--	--	4884	13000	13000
సూపర్ 10	--	--	సూపర్ 10	--	--
నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ			ఏసీ స్పెషల్ వెరైటీ		
తేజ	8000	18500	తేజ	10000	18600
బ్యాడిగి	9000	14500	బ్యాడిగి	11000	11000
దేవనూరు డీలక్స్	9500	15500	దేవనూరు డీలక్స్	9000	16500
తెల్లకాయలు	5000	11500	తెల్లకాయలు	6000	10000

గుంటూరు సిటీ వార్తలు

◆ గుంటూరు తూర్పు ◆ పశ్చిమ

సీనియర్ అకౌంటెంట్ బెదిరిస్తున్నారు

● డీటీఓ సమక్షంలో నిర్వహించిన సమావేశంలో ఉద్యోగస్తులు

● కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని వెల్లడి



జిల్లా ఖజానా అధికారి రాజగోపాల్ ఛాంబర్ లో విలేకరుల సమావేశం నిర్వహిస్తున్న అధికారులు,ఉద్యోగులు

గుంటూరు సిటీ, సెప్టెంబరు 20 : జిల్లా ఖజానా కార్యాలయంలో సీనియర్ అకౌంటెంట్‌గా పనిచేస్తున్న చాంద్ బాషా తమను బెదిరిస్తున్నట్లు ఆ శాఖ ఉద్యోగులు ఆరోపించారు. శుక్రవారం జిల్లా ఖజానాధికారి చాంబర్‌లో ఉద్యోగస్తులు విలేకరుల సమావేశం నిర్వహించారు. డీటీఓ రాజగోపాల్ మాట్లాడుతూ పలువురు ఉద్యోగుల సీట్లు మార్చాలని తనపై పలుమార్లు చాంద్ బాషా ఒత్తిడి తీసుకొచ్చినట్లు వెల్లడించారు. చెప్పిన విధంగా ఉద్యోగుల సీట్లు తాను మార్చలేదన్న కారణంతో పత్రికల్లో వార్తలు రాయించినట్లు చెప్పుకొచ్చారు. ఎస్టీఓ సుజాత సీటు మార్పు విషయంలో పలుమార్లు సూర్యనారాయణ ద్వారా ఫోన్ కూడా చేయించి బెదిరించినట్లు ఆరోపించారు. ఈ సందర్భంగా ఎస్టీఓ సుజాత మాట్లాడుతూ గత మూడేళ్లుగా చాంద్ బాషా తన విధుల్లో జోక్యం చేసుకొని ఇబ్బంది పెడుతున్నారని, ఆడిట్ చేయాల్సిన బిలులను సైతం మంజూరు చేయాల్సిందిగా ఒత్తిడి చేశారని ఆరోపించారు. ఆయా బిల్లులు పాస్ చేయని పక్షంలో ఏసీబీకి,విజిలెన్స్‌కు ఫిర్యాదు చేస్తానని పలుమార్లు తనను వేధించినట్లు చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సూర్యనారాయణ కూడా తనకు ఫోన్ చేసి బెదిరించారని ఆరోపించారు. ఎస్టీఓ అరుణకుమారి మాట్లాడుతూ నరసరావుపేట నుండి గుంటూరు డీటీఓ కార్యాలయానికి 'నేనే బదిలీ చేయించాను' అని బాషా చెబుతూ ఖర్చులు నిమిత్తం కొంత నగదు ఇవ్వాలని అడిగారని ఆరోపించారు. ప్రభుత్వ ఉద్యోగ సంఘం వార్షికోత్సవానికి విరాళాలు ఇవ్వాలని కూడా పలుమార్లు ఒత్తిడి చేసినట్లు ఉద్యోగులు తెలిపారు. ఈ సందర్భంగా ఖజానా ఉద్యోగులు మాట్లాడుతూ ఈ విషయమై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు చెప్పారు. సమావేశంలో ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు పవన్ కుమార్,ఎన్జీవో అసోసియేషన్ పట్టణ అధ్యక్షుడు సూరి పాల్గొన్నారు.



జిల్లా రెవెన్యూ అధికారి పెద్దిరోజాకు వినతిపత్రం అందజేస్తున్న ఉద్యోగులు

ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు చాంద్ బాషాను డీటీఓ రాజగోపాల్ వేధిస్తున్నారు

● రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటేశ్వరరెడ్డి ఆరోపణలు

గుంటూరు సిటీ, సెప్టెంబర్ 20 : ప్రభుత్వ ఉద్యోగుల సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు చాంద్ బాషాను జిల్లా ఖజానాధికారి రాజగోపాల్ వేధిస్తున్నారని రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటేశ్వరరెడ్డి ఆరోపించారు. ఈ మేరకు శుక్రవారం జిల్లా రెవెన్యూ అధికారి పెద్దిరోజాను కలిసి వినతిపత్రం సమర్పించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఖజానా అధికారి రాజగోపాల్ ఇరవై రోజుల క్రితం ఖజానా కార్యాలయంలో పనిచేస్తున్న ఉద్యోగులను డైరెక్టర్ ఆఫ్ ట్రెజరీస్ అండ్ అకౌంట్స్‌కు పంపించి చాంద్ బాషాపై ఫిర్యాదు చేయించారని ఆరోపించారు. గుంటూరు ఉప ఖజానా కార్యాలయంలో పనిచేస్తున్న ప్రతి ఉద్యోగికి మెమోలు జారీ చేసి, అక్కడున్న ఓ ఉద్యోగిని సస్పెండ్ చేసిన ఖజానాధికారిని చాంద్ బాషా ప్రశ్నించారని,ఈ అక్కసుతో విలేకరుల సమావేశం నిర్వహించి ఆయన తమను అబాసుపాలు చేస్తున్నారని విమర్శించారు. వినతిపత్రం అందజేసిన వారిలో చాంద్ బాషా, జిల్లా కార్యదర్శి శివారెడ్డి, కరీముల్లాషాఖాదిరి, మహిళా విభాగం అధ్యక్షురాలు హేమలత, పద్మజ ఉన్నారు.

క్రీడల్లో సత్తాచాటిన 'కేఎల్‌పీ' విద్యార్థులు



విద్యార్థులను అభినందిస్తున్న కృష్ణప్రసాద్ తదితరులు

గుంటూరు(విద్య),సెప్టెంబరు 20: స్థానిక జెకెసి కళాశాల రోడ్డులోని డాక్టర్ కేఎల్‌పీ పాఠశాల విద్యార్థులు వివిధ జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో విజయ కేతనం ఎగురవేశారని పాఠశాల కార్యదర్శి డాక్టర్ కొండబోలు కృష్ణప్రసాద్ శుక్రారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సీబీఎస్ఈ క్లస్టర్ గేమ్స్ మిర్యాలగూడలో జరిగాయని ఇందులో అథ్లెటిక్స్‌లో మెహరాజ్ (11వ తరగతి) కాంస్యపతం, సాయి శరణ్య (11వ తరగతి) విద్యార్థి రజి తం పతకం సాధించి జాతీయ స్థాయిలో జరిగే పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు. 'టాటా బిల్డింగ్ ఇండియా' స్కూల్ ఈజీ వ్యాస రచన పోటీల్లో ఉమస్వత్ తెహసిన్, కాయల నాగశ్రావ్య, నక్క స్వరూపిణి రన్నర్స్ నిలిచారు. సీని యర్ విభాగంలో అక్షయ అనే విద్యార్థిని ప్రథమ బహుమతి సాధించినట్లు తెలిపారు. ఎల్ ప్రగతి, ఓ వెంకట సాయి తదితరులు ప్రశంసా పత్రాలు పొందారని తెలిపారు. విద్యార్థులను ప్రిన్సిపల్ రత్తయ్య తదితరులు అభినందించారు.

'తల్లికి వందనం'పై అవగాహన

గుంటూరు(తూర్పు), సెప్టెంబరు 20: రూరల్ మండలంలో జొన్నలగడ్డ గ్రామంలో 'స్వచ్ఛతా హి సేవ'లో భాగంగా తల్లికి వందనం కార్యక్రమం నిర్వహిం చారు. కృషి విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్త డాక్టర్ గంగాదేవి మొక్కలు నాటి, అవగాహన సదస్సు నిర్వహించారు. సర్పంచ్ ఎం.శిరీష, మాజీ ఉపసర్పంచ్ వీనవీన్‌రెడ్డి పాల్గొన్నారు.

30న విద్యుత్ కాంట్రాక్టు కార్మికుల నిరసన ర్యాలీ, ధర్నా

గుంటూరు, సెప్టెంబరు 20: యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్, పేస్ రేట్, స్టోర్ హమాలీలతో న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 30న గుంటూరులో నిరసన ర్యాలీ, ధర్నా కార్యక్రమం నిర్వహించనున్నారు. శుక్రవారం ఈ విషయాన్ని యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు బి.లక్ష్మణరావు, అధ్యక్షులు జీ. పవన్, నగర అధ్యక్షులు గంగాధర్, అమరావతి డివిజన్ ఉపాధ్యక్షులు ఎమ్ రవికుమార్ తెలిపారు.

28న సంక్షేమ పథకాలపై అవగాహన సదస్సు

గుంటూరు(తూర్పు), సెప్టెంబరు 20: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలు, సబ్సిడీ ఋణాలపై ఈనెల 28న అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్టు రాష్ట్రీయ మహాజన సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు కంభం ఆనంద్ కుమార్ తెలిపారు. సదస్సుకు సంబంధించన పోస్టర్లను స్థానిక లాడ్జీ సెంట ర్‌లోని సంఘ కార్యాయలంలో శుక్రవారం పోస్టర్లను ఆవిష్కరించారు.

సురక్షిత సమాజ లక్ష్యమే 'వారధి'

గుంటూరు, సెప్టెంబరు 20 : ప్రజలు, పోలీస్ వ్యవస్థ మధ్య స్నేహపూరిత వాతావరణాన్ని నెలకొల్పుతూ సురక్షితమైన సమాజాన్ని నిర్మించ టమే 'వారధి' ముఖ్య ఉద్దేశమని నల్లపాడు ఎస్సై వాసు అన్నారు. నల్లపాడు పోలీస్ స్టేషన్ పరిధిలోని చిన్న పలకలూరులో శుక్రవారం వారధి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మహిళలు, విద్యార్థులు సామాజిక మాధ్యమాల్లో తమ ఫొటోలను పెట్టొద్దని, అపరిచితులకు వ్యక్తిగత వివరాలను ఇవ్వొదని తెలిపారు.

ఘనంగా తులసీ యోగీష్ చంద్ర పుట్టినరోజు వేడుకలు



కేక్ కట్ చేస్తున్న తులసీ సీడ్స్ ఎండీ యోగీష్ చంద్ర తదితరులు

గుంటూరు, సెప్టెంబరు 20: తులసీ సీడ్స్ మేనేజింగ్ డైరెక్టర్ తులసి యోగీష్ చంద్ర పుట్టినరోజు వేడుకలు అరండల్ పేటలోని 'యోగీ భవన్' లో శుక్ర వారం ఘనంగా జరిగాయి. తులసి కార్యాలయ సిబ్బంది, అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు, శ్రేయోభిలాషులు, అభిమానులు వారిని పూలమాలలు, పుష్ప గుచ్ఛాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. తులసి యోగీష్ మాట్లా డుతూ అభిమానులు, శ్రేయోభిలాషుల సమక్షంలో తన జన్మదిన వేడుకలు జరుపు కోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. సంస్థ క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పుడు వెన్ను దన్నుగా నిలిచిన ప్రతి ఒక్క ఉద్యోగిని ఆయన ప్రశంసించారు. ప్రధాని నరేంద్ర మోడీ దేశానికి చేస్తున్న సేవలు, దేశ సంక్షేమం కోసం వారు తీసుకుంటున్న నిర్ణయాలను యోగీష్ ప్రశంసించారు. తాను తన సోద రుడు తులసి కృష్ణ చైతన్య తులసి గ్రూప్ సంస్థలను ఎంతో బాధ్యతతో తమ తండ్రి తులసి రామచంద్ర ప్రభు ఆశయాలకు అనుగుణంగా అత్యుత్తమ నాణ్యతతో కూడిన ఉత్పత్తులను వినియోగదారులకు అందజేస్తున్నామన్నారు. కార్యక్రమంలో పలువురు నాయకులు టీవీ రావు, చందు సాంబశివరావు, ఏటుకూరు మాజీ సర్పంచ్ ఉగ్గిరాల సీతారామయ్య, మలిశెట్టి సుబ్బారావు, తోట రామకృష్ణ, తోట సుబ్బారావు, తోట శ్రీని వాస్, పసుపులేటి రమణయ్య, విష్ణు మొలకల ప్రసాద్, బైరిశెట్టి మల్లికార్జున రావు, సుప్రీం సర్కిల్స్ జవహర్, పోలినేని సాంబశివరావు, మాగంటి సుధాకర్ యాదవ్, దళవాయి సుబ్రహ్మణ్యం, మామిడాల రాజేష్, షేక్ ఖాసిం, చిట్టిప్రోలు శ్రీధర్, ఉగ్గిరాల రాజా, ఉగ్గిరాల కోటేశ్వరరావు, బొక్కిసం శివరాం, తులసి గ్రూప్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా వందరోజుల పాలన

● 'ఇది మంచి ప్రభుత్వం'లో కలెక్టర్ నాగలక్ష్మి



అంకమ్మనగర్‌లో పర్యటిస్తున్న కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి

గుంటూరు, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): ప్రజల ఆకాంక్షలు, అవసరాలకు అనుగుణంగా ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి అన్నారు. శుక్రవారం స్థానిక అంకమ్మ నగర్‌లో 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. నగర పాలక సంస్థ అధికారులు, సచివాలయ ఉద్యోగులతో కలిసి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం వంద రోజుల పాలనలో అమలు చేసిన కార్యక్రమాలను వివరించారు. కరపత్రాలను పంపిణీ చేసి 'మన మంచి ప్రభుత్వం' స్టిక్కర్లను అతికించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నూతన ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లోనే వృద్ధాప్య పెన్షన్‌ను రూ.3 వేల నుంచి రూ.4 వేలకు పెంచారని. దివ్యాంగ పెన్షన్‌ను రూ.3 వేల నుంచి రూ.6 వేలకు, శాశ్వత అంగవైకల్యం ఉన్నవారికి పెన్షన్ రూ.5 వేల నుంచి రూ.15 వేలకు పెంచి ఇంటి వద్దకే ప్రతి నెల మొదటి తేదీ ఉదయాన్నే పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. మెగా డీఎస్సీ ఉత్తర్వులు, రాష్ట్ర వ్యాప్తంగా 175 అన్న క్యాంటీన్ల ఏర్పాటు, ల్యాండ్ టైటిల్ యాక్టింగ్ రద్దు, ఉచిత ఇసుక విధానం అమలు మొదలైన అంశాల గురించి ఆమె ప్రస్తావించారు. ఇటీవల వచ్చిన వరద ముంపు ప్రాంతాల్లో సహాయక చర్యలు చేపట్టడంతో పాటు బాధితులకు పూర్తి స్థాయిలో ఆర్థిక సహాయం అందిస్తామని, రూ.1674 కోట్లు ధాన్యం కొనుగోలు బకాయిలు రైతులకు జమ చేసినట్లు చెప్పారు. పింఛన్ పంపిణీపై స్థానికులు సంతృప్తి వ్యక్తం చేశారు.

పారిశుధ్యకార్మికులపై కలెక్టర్‌కు ఫిర్యాదు

అంకమ్మనగర్‌లో పారిశుధ్య కార్మికులు సక్రమంగా వ్యర్థాలు తొలగించడం లేదని, కాలువలు శుభ్రపరచడం లేదని కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. పారిశుధ్య కార్మికులు ప్రతి ఇంటికి వెళ్లి వ్యర్థాలు సేకరించేలా పర్యవేక్షించాలని, ప్రస్తుతం పని చేస్తున్న వారి పారిశుధ్య కార్మికులను వేరే ప్రాంతాలకు బదిలీ చేసి ఇక్కడ వేరే వారిని నియమించాలని, అంకమ్మ నగర్‌లోని కాలువలన్నింటిని రెండు రోజుల్లో పూర్తిస్థాయిలో పూడిక తీసి శుభ్రం చేయాలని శానిటరీ సూపర్వైజర్‌ను కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో జీఎంసీ అదనపు కమిషనర్ రాజ్యలక్ష్మీ, జెడ్పి డిప్యూటీ సిఈఓ మోహన్‌రావు, వార్డు సచివాలయాల సూపరింటెండెంట్ శివన్నారా యణ, ఉపాసెల్ సూపరింటెండెంట్ వేణుబాబు, గుంటూరు పశ్చిమ మండల ఇన్‌చార్జ్ తహసీల్దార్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

స్వర్ణయుగం వైపు అడుగులు: ఎమ్మెల్యే గళ్లా మాధవి

గుంటూరు, సెప్టెంబరు 20(ఆంధ్రజ్యోతి): రాష్ట్రం రాతి యుగం నుంచి స్వర్ణయుగంలోకి అడుగులు వేస్తోందని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్లా మాధవి అన్నారు. రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడి వంద రోజులైన సందర్భంగా నియోజకవర్గంలోని అంకమ్మ నగర్‌లో శుక్రవారం 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే మాధవి ఇంటింటికి తిరిగి వంద రోజుల్లో ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను కరపత్రం రూపంలో ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లోనే ప్రజల్లోకి నేరుగా వెళ్లి ప్రభుత్వ పనితీరు గురించి అడుగుతున్నా మంటే అది తమ నిజాయతీ, నిబద్ధతకు ఇది నిదర్శనమని చెప్పారు. వచ్చే ఏడాది మార్చిలోపు లబ్ధిదారులకు గృహాలను పూర్తి చేసి ఇవ్వనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఆర్-5 జోన్ ఇన్‌చార్జి కే.రవీంద్ర, ఎస్. కనకాచారి, రాజీవ్ ఆనంద్, కే.శ్రీనివాస్, ఎం. శివప్రసాద్, ఎం. మ్యాని, కే.హనుమంతరావు, ఎస్. శ్రీనివాస్, ఏ.హరి, డీ.రమణ, ఎం.పద్మశ్రీ తదితరులు పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే గళ్లా మాధవి

ఎస్‌కేబీఎం స్కూల్‌ను సందర్శించిన ఎమ్మెల్యే మాధవి

గుంటూరు, సెప్టెంబరు 20(ఆంధ్రజ్యోతి): నియోజకవర్గంలో ఉన్న ఎస్కేబీఎం స్కూల్‌ను ఎమ్మెల్యే గళ్లా మాధవి శుక్రవారం సందర్శించారు 'స్వచ్ఛ భారత్ మిషన్'లో భాగంగా స్కూల్ ఆవరణలో ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి ఆమె మొక్కలు నాటారు. గతంలో కురిసిన భారీ వర్షాలకు పీకలవాగులో పాఠశాల ప్రహరీ కూలిపోవడంతో వెంటనే నిర్మించాలని మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు.

ఎమ్మెల్యేను కలిసిన వెస్ట్ ట్రాఫిక్ డీఎస్పీ

గుంటూరు, సెప్టెంబరు 20(ఆంధ్రజ్యోతి): గుంటూరు వెస్ట్ ట్రాఫిక్ డీఎస్పీగా బాధ్యతలు తీసుకున్న ఎం. రమేశ్ ఎమ్మెల్యే గళ్లా మాధవిని శుక్రవారం ఆమె కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఆమెకు పుష్ప గుచ్ఛం అందజేశారు.



బాలికలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్

క్రమశిక్షణే భవిష్యత్తుకు బంగారు బాట

గుంటూరు, సెప్టెంబరు 20(ఆంధ్రజ్యోతి): క్రమశిక్షణతో కూడిన విద్య మాత్రమే విద్యార్థులకు బంగారు బాట వేస్తుందని, భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించటానికి నైతిక విలువలతో కూడిన విద్య అవసరమని ఎమ్మెల్యే నసీర్ అన్నారు. గుంటూరు రాజావారి తోటలోని బీసీ బాలికల వసతి గృహాన్ని, బాలుర వసతి గృహాన్ని శుక్రవారం ఆయన సందర్శించారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనంపై సంతృప్తి వ్యక్తం చేశారు. వసతి గృహాల్లో ఉంటున్న విద్యార్థులకు తన ఖర్చుతో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయిస్తానని ఆయన హామీ ఇచ్చారు. హాస్టల్లో టాయిలెట్లు, బోర్లు, హాస్టల్ భవనం పైకప్పు మర మ్మతుల విషయాలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లి పూర్తి చేయిస్తానని చెప్పారు. విద్యార్థులకు నోటు పుస్తకాలు, దోమతెరలు, స్నాక్స్, తన సొంత ఖర్చుతో పంపిణీ చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ పోతురాజు సమత, హాస్టల్ వార్డెన్లు పాల్గొన్నారు.

చెట్లు ప్రగతికి మెట్లు

గుంటూరు, సెప్టెంబరు 20(ఆంధ్రజ్యోతి): పచ్చదనం లేకపోవడం వల్ల కాలుష్యం పెరిగిపోయి పర్యావరణ సమతుల్యత దెబ్బతింటుందని, దాని వల్ల అకాల వర్షాలు పడటం అతివృష్టి అనావృష్టి కి కారణమవుతున్నాయని ఎమ్మెల్యే నసీర్ అన్నారు. స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం గుంటూరు నందివెలుగు రోడ్డులోని చెన్నై కుంట చెరువు వద్ద మొక్కలు నాటే కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

దేవుడి లడ్డులో గొడ్డు మాంసమా?

● నిందితులపై కఠిన చర్యలకు శ్రీధర్ శర్మ డిమాండ్

గుంటూరు, సెప్టెంబరు 20 : హిందువులు అత్యంత పవిత్రంగా భావించే తిరుపతి లడ్డూ ప్రసాదంలో చేప నూనె, పశు మాంసం కలపడం అత్యంత హేయమైన చర్యలని, ఇందుకు బాధ్యులైన వారిపై తక్షణం కఠిన చర్యలు తీసుకోవాలని బ్రాహ్మణ చైతన్య వేదిక రాష్ట్ర అధ్య క్షుడు శిరిపురపు శ్రీధర్ శర్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం గుంటూరులో ఆయన విలేకరులతో మాట్లాడుతూ టీటీడీలో వెలుగు చూసిన ఈ వ్యవహారంతో ప్రమేయం ఉన్న వారితో పాటు బాధ్యులందరిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

కల్తీ నెయ్యితో తిరుమల లడ్డూ తయారీ బాధాకరం

గుంటూరు, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): తిరుమల లడ్డూ తయారీలో కల్తీ నెయ్యిని వినియోగించడం బాధాకరమైన విషయమని బీజేపీ రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు అన్నారు. శుక్రవారం చంద్ర మౌళినగర్‌లోని పార్టీ కార్యాలయంలో జరిగిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. టీటీడీలో పని చేసిన ఈవో ధర్మారెడ్డి కూడా కల్తీ నెయ్యి వచ్చిన విషయం అంగీకరించారని, కొన్ని లారీలను వెనక్కు పంపినట్లు చెప్పారని, ఆ కంపెనీలపై ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. ప్రసాదం తయారీలో తప్పుడు విధానాల వెనుక అంతర్జాతీయ క్రైస్తవుల హస్తం ఉందని అను మానం వ్యక్తం చేశారు. ఆల్ఫా సంస్థకు ఎందుకు కాంట్రాక్టు ఇచ్చారు ? ఎంతకు ఇచ్చారు? వంటి విషయాలను బయటపెట్టాలని డిమాండ్ చేశారు. బీజేపీ జిల్లా అధ్య క్షుడు వీ.నరేంద్ర కుమార్, రాష్ట్ర పబ్లిసిటీ, లిటరేచర్ కన్వీనర్ పీ. రవికుమార్ పాల్గొన్నారు.

కూటమి పాలనలో అభివృద్ధి, సంక్షేమం: ఎమ్మెల్యే నసీర్

గుంటూరు, సెప్టెంబరు 20(ఆంధ్రజ్యోతి): వందరోజుల కూటమి పాలనలో అభివృద్ధి, సంక్షేమం కలిసి సాగాయని, వందరోజుల పాలన అత్యద్భుతమని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ అన్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమం, అభివృద్ధిపై ప్రజలకు వివరించేందుకు నియోజకవర్గంలోని 8వ డివిజన్‌లో ప్రారంభించిన 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వ అరాచకత్వంతో కుంటుపడ్డ నియోజకవర్గానికి మళ్లీ పూర్వ వైభవం కల్పించే దిశగా అడుగులు వేస్తున్నామన్నారు. తమ ప్రభుత్వం దీపావళి నుంచి ఉచిత గ్యాస్ సిలిండర్ అందివ్వనుందని, ఇంటింటికి కుళాయిపైనా సమీక్షించిందని,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపైనా ఇప్పటికే అధ్యయనం దాదాపు పూర్తయిందని చెప్పారు. కార్యక్రమంలో జనసేన జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు, షాజీలా, జస్వంత్, జాగర్లమూడి శ్రీనివాస్, శ్రీను నాయక్, జడ సురేష్, శేఖర్, అంకమ్మరావు తదితరులు పాల్గొన్నారు.

శతాధిక విద్యావంతురాలికి ఘన సత్కారం

గుంటూరు(తూర్పు), సెప్టెంబరు 20: వందేళ్ల క్రితం సెప్టెంబరు 20న ఓ సాంప్రదాయక కుటుంబంలో దొంతరాజు శ్రీరాములు, మీనాక్షమ్మ దంపతులకు ముప్పాళ్ళ అరుంధతిదేవి జన్మించింది. ఆమె కుమారులు, కుమార్తెలు, కుటుంబసభ్యులు, బంధువులు కలిసి ఆమె పుట్టినరోజును ఘనంగా చేశారు. స్థానిక బ్రాడీపేట బ్రాహ్మణ సేవాసమితి సమావేశ మందిరంలో శుక్రవారం నాడు జరిగిన ఈ వేడుక జరిగింది. ఈ వేడుకలో పాల్గొన్న ప్రముఖ హైకోర్టు న్యాయవాది కవిపురపు పట్టాభిరాముడు మాట్లాడుతూ అరుంధతి దేవి పెద్ద బాలశిక్ష కంఠస్థం చేయడంతో పాటు రామాయణ, భారత,భాగవత పురాణ గ్రంథాలను వల్లె వేశారన్నారు. గాంధీ మహాత్ముని పిలుపుమేరకు స్వరాజ్య సంగ్రామంలో ఉన్నవ లక్ష్మీ నారాయణ లక్ష్మీబాయమ్మ, వావిలాల గోపాలకృష్ణయ్య వంటి సమర యోధులతో కలసి పాల్గొన్నారని చెప్పారు.

డిమాండ్లు పరిష్కరించే వరకూ ఆందోళన

● పీహెచ్‌సీ వైద్యులు

గుంటూరు సిటీ, సెప్టెంబరు 20 : తమ డిమాండ్లను పరిష్కరించే వరకు ఆందోళన కొనసాగిస్తూనే ఉంటామని గుంటూరు జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో శుక్రవారం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖఅధికారి డాక్టర్ విజయలక్ష్మిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారుల సంఘం నాయకులు మాట్లాడుతూ జీఓ 85ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

బదిలీల ప్రక్రియ కలెక్టర్ సమక్షంలో జరగాలి

● ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బందెల నాసర్ జీ

గుంటూరు(తూర్పు), సెప్టెంబరు 20: సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ బదిలీల ప్రక్రియ కలెక్టర్ సమక్షంలో జరగాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బందెల నాసర్ జీ డిమాండ్ చేశారు. శుక్రవారం కొత్తపేట మల్లయ్య లింగం భవన్‌లో అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ ఎఫ్) ఆధ్వర్యంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా సోషల్ వెల్ఫేర్ డీడీ మధుసూదన్‌రావుఆధ్వర్యంలో జరుగుతున్న బదిలీలలో అక్ర టమాలు జరుగుతున్నాయని ఆరోపించారు. ఏసీబీ కేసు ఉన్నప్పటికి, ఆయన్ని విధుల్లోనే కొనసాగిస్తున్నారని, ఈ విషయమై రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిని, కలెక్టర్‌ను, రాష్ట్ర అధికారులను కలిసి ఫిర్యాదు చేసినా ఫలితం లేదని చెప్పారు. తక్షణమే డీడీని విధుల్లో నుంచి తొల గిం చాలని లేనిపక్షంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. సమా వేశంలో జిల్లా అధ్యక్షులు పీ.వెంకటేష్ యశ్వంత్, దుర్గా సాయి పాల్గొన్నారు.

ఘనంగా అక్కినేని పురస్కారాల ప్రదానం



అతిథులను సత్కరిస్తున్న నిర్వాహకులు

గుంటూరు(తూర్పు), సెప్టెంబరు 20: స్థానిక అమరావతి రోడ్డులోని సురేష మూవీస్ కార్యా లయంలో ఈవీవీ కళా వాహిని ఆధ్వర్యంలో ప్రముఖ నటుడు అక్కినేని నాగేశ్వరరావు జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. సభకు కళా వాహిని అధ్యక్షుడు వెచ్చా కృష్ణమూర్తి అధ్య క్షత వహించారు. ఈ సందర్భంగా సీనియర్ ఫిలిం జర్నలిస్ట్, దర్శక, రచయిత ప్రభుకు సీనియర్‌పాత్రికేయ సామ్రాట్ బిరుదు, సురేష్ మూవీస్ జిల్లా మేనేజర్ మాదల రత్తయ్యకు అక్కినేని పురస్కారం ప్రధానం చేశారు. కార్యక్రమంలో అక్కినేని అభిమానులు లండన్ ప్రసాదు, మణీ, పి కిరణ్, రమణ, గుప్తా తదితరులు పాల్గొన్నారు.

బోయి భీమన్నకు ఘన నివాళి

గుంటూరు(తూర్పు), సెప్టెంబరు 20: తెలుగు సాహిత్యాన్ని, ఆంగ్ల కవిత్వాన్ని తెలుగువారికి పరిచయం చేసిన తొలి తరం కవి రచయిత బోయి భీమన్న అని పాగళ్ళ ప్రకాష్ తెలిపారు. శుక్రవారం భీమ్ భారత్ కార్యాలయంలో బోయి భీమన్న 113వ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో తాటికొండ నరసింహారావు, చట్లా డేన్నిస్ రాయ్, కొండపల్లి విల్సన్, పాటిబండ్ల కోటేశ్వరరావు, శ్యామ్, నల్లపు నీలాంబరం తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ పాలనలో దోపిడీ: షేక్ చిన్నబాజీ

గుంటూరు, సెప్టెంబరు 20(ఆంధ్రజ్యోతి): టీడీపీ ప్రకటించిన సూపర్ సిక్స్ అమలయ్యాక జగన్‌రెడ్డిని గాడిదపై ఊరేగిస్తామని మిర్చియార్డు మాజీ డైరెక్టర్ షేక్ చిన్న బాజీ అన్నారు. పార్టీ జిల్లా కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. వైసీపీ పాలనలో ఆంధ్రాలో సహజ వనరుల దోపిడీ జరిగిందని, ప్రజలకు, ఉద్యో గులకు, మీడియాకు స్వేచ్ఛ లేకుండా పోయిందని, ఐఏఎస్‌లు, ఐపీఎస్‌ల చేత ఎన్నో పాపాలు చేయించి అక్రమ కేసులు బనాయించారని విమర్శించారు. కూటమి ప్రభుత్వాన్ని గెలిపించి ప్రజలు మంచి నిర్ణయం తీసు కున్నారని, కార్యక్రమంలో కే.శివరామయ్య, పీ.బలరాం, కే.సతీష్ గౌడ్ పాల్గొన్నారు.

చంద్రమౌళీనగర్‌లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

గుంటూరు, సెప్టెంబరు 20: విద్యుత్ లైన్‌ల నిర్వహణలో భాగంగా డి 8 సెక్షన్ పరిధిలోని చంద్రమౌళీనగర్‌లో శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఆపరేషన్ ఏఈ చిట్టి బాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయమై ప్రజలు సహకరించాలని కోరారు.



ఆరోగ్య అవగాహన పత్రాన్ని ఆవిష్కరిస్తున్న కమిషనర్ పీ.శ్రీనివాసులు, జిల్లా వైద్య అధికారిణి విజయలక్ష్మి తదితరులు

ఐటీసీ బంగారు భవిష్యత్ ఆధ్వర్యంలో

ప్రజారోగ్య కార్మికులకు వైద్య పరీక్షలు

గుంటూరు(కార్పొరేషన్), సెప్టెంబరు 20: ప్రజారోగ్య పరిరక్షణకు నిరంతరం కృషి చేసే ప్రజారోగ్య కార్మికులకు వైద్య పరీక్షలు చేస్తున్న ఐటీసీ బంగారు భవిష్యత్ ప్రతినిధులకు గుంటూరు నగరపాలక సంస్థ నుండి ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం స్వచ్ఛ తా హి సేవాలో భాగంగా స్థానిక రెవెన్యూ కళ్యాణ మండపంలో ఐటీసీ బంగారు భవిష్యత్ ఆధ్వర్యంలో ప్రజారోగ్య కార్మికులకు నిర్వహించిన వైద్య పరీక్షలు, ఆర్థిక పొదుపు పై అవగాహన శిబిరంలో కమిషనర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ విజయవాడ వరద సహాయక చర్యల్లో పాల్గొన్న కార్మికులకు త్వరలో రెండు జతల బట్టలు అందిస్తామని చెప్పారు. కార్మికులకు, వారి కుటుంబ సభ్యులకు జీఎంసీ తరఫున నియోజకవర్గాల వారీగా మెగా హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. కార్మికులు తమ సమస్యలను నేరుగా తమ దృష్టికి తీసుకు వస్తే వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామన్నారు. స్వచ్ఛత హి సేవా 4వ రోజు నగరంలో విరివిగా మొక్కలు నాటే కార్యక్రమాలు జరిగినట్లు తెలిపారు. డీఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ విజయలక్ష్మీ మాట్లాడుతూ నగరంలోని పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో సుమారు 62 రకాల వైద్య పరీక్షలు, చికిత్సలు అందుబాటులో ఉన్నాయని ప్రజారోగ్య కార్మికులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. ప్రజారోగ్య కార్మికుల కోసం కేన్సర్ స్క్రీనింగ్ క్యాంప్ త్వరలో ఏర్పాటు చేస్తామన్నారు. ఐటీసీ బంగారు భవిష్యత్ సీనియర్ ప్రోగ్రాం మేనేజర్ గౌరీనాయుడు మాట్లాడుతూ స్వచ్ఛ భారత్ సాధనలో ముందు ఉండే కార్మికులకు అండగా ఉంటామన్నారు. కార్మికుల పిల్లల్లో 18 నుండి 30 ఏళ్లలోపు, 8వ తరగతి పాస్ అయి, నిరుద్యోగులుగా ఉంటే వారికి తగిన వృత్తి శిక్షణ అందించి, ప్రైవేట్ కంపెనీల్లో ఉద్యో గాలు అందించేందుకు తోడ్పాటు ఇస్తామన్నారు. అనంతరం కార్మికుల ఆరోగ్య భద్రత, ఆర్థిక అంశాలపై అవగాహన పుస్తకాలను, పర్యావరణ హితంగా ఉండే గుడ్డ సంచు లను కార్మికులకు అందించారు. కార్యక్రమంలో పోస్టల్ డిపార్ట్మెంట్ పిఆర్‌ఓ మాధవ్, శానిటరీ సూపర్‌వైజర్ సోమ శేఖర్, ఐటీసీ బంగారు భవిష్యత్ నుండి సురేష్, నిరంజన్, నారాయణపాల్గొన్నారు.

22 న సైకిల్ ర్యాలీ

గుంటూరు(కార్పొరేషన్), సెప్టెంబరు 20: స్వచ్ఛత హి సేవాలో భాగంగా ఈ నెల 22న (ఆదివారం) ఉదయం 6:30 గంటలకు జీఎంసీ ఆధ్వర్యంలో సైక్లోథాన్ (సైకిల్ ర్యాలీ) చేపడుతున్నట్లు నగర కమిషనర్ పులి శ్రీనివాసులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం ఉదయం 6:30 గంటలకు పోలీస్ పెరేడ్ గ్రౌండ్ వద్ద ప్రారం భమై రమేష్ హాస్పిటల్, శంకర్ విలాస్ సెంటర్, మదర్ థెరిస్సా విగ్రహం సెంటర్, కొరిటపాడు సెంటర్, గుజ్జనగుండ్ల జంక్షన్, కంకరగుంట ఫ్లై ఓవర్ మీదుగా తిరిగి పోలీస్ పెరేడ్ గ్రౌండ్ కి సైక్లోథాన్ చేరుతుందని తెలిపారు. ఈ ర్యాలీలో విద్యార్థులు, ప్రభుత్వ ఉద్యోగులు, పన్ను చెల్లింపుదారులు,వ్యాపారస్తులు, ప్రజా ప్రతినిధులు, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొంటారని, నగర ప్రజలు కూడా అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

వందరోజుల్లోనే వెయ్యి అడుగులు: డేగల ప్రభాకర్



గుంటూరు, సెప్టెంబరు 20(ఆంధ్రజ్యోతి): ప్రజల నమ్మకం వొమ్ము కాలేదని, వంద రోజుల్లోనే ప్రజల కోసం ప్రభుత్వం వేయి అడుగులు వేసిందని, సంక్షోభంలో వున్న రాష్ట్ర సంక్షేమం దిశగా పయనిస్తోందని తెలుగుదేశంపార్టీ గుంటూరు నగర అధ్యక్షుడు డేగల ప్రభాకర్ అన్నారు. టీడీపీ నగర కార్యాలయంలో శుక్ర వారం ఆయన విలేకరులతో మాట్లా డుతూ రూ.10 లక్షల కోట్ల అప్పులు, గాడి తప్పిన వ్యవ స్థలు, అస్తవ్యస్తంగా ప్రభుత్వ శాఖలు, పెం డింగ్ బిల్లులు అనేక సవాళ్లను విసిరినా తన సుదీర్ఘ అనుభవం, అందరి సహకారంతో రాష్ట్ర పరిపాలనను చంద్ర బాబు గాడిలో పెడుతున్నారని ప్రశంసించారు. గ్రామాల్లో మళ్లీ వెలుగులు నింపేందుకు 17 వేల కి.మీ సీసీ రోడ్లు, 10 వేల కి.మీ డ్రెయిన్ల నిర్మాణానికి, కొత్త లిక్కర్ పాలసీకి కూటమి సర్కార్ శ్రీకారం చుట్టిందన్నారు.

జగన్ క్షమార్హుడు కాదు: పిల్లి మాణిక్యరావు

గుంటూరు, సెప్టెంబరు 20(ఆంధ్రజ్యోతి): జగన్ పాపాలకు అంతే లేకుండా పోయిందని, అతడు ఏమాత్రం క్షమార్హుడు కాదని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పిల్లి మాణిక్యరావు శుక్రవారం ఒక ప్రక టనలో పేర్కొన్నారు. తిరుపతి లడ్డూ విషయమై జగన్‌కు, సుబ్బారెడ్డి బృం దానికి తీవ్రమైన శిక్షను విధించాలని ఆయన డిమాండ్ చేశారు. కాసుల కోసం కక్కుర్తి పడి తిరుమల లడ్డూను అపవిత్రం చేసి, లక్షలాదిమంది భక్తుల మనోవేదనకు జగన్ కారకుడయ్యాడని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తిరుమల దేవుడి ప్రసాదాన్ని అపవిత్రం చేసిన జగన్ కి 11 సీట్ల శిక్ష సరిపోదని, జీవితకాలం అనుభవించే శిక్షను ఆయనకు వేయాలని అన్నారు. వైవీ సుబ్బారెడ్డి ప్రమాణం చేసినంత మాత్రాన లడ్డూ ప్రసాదాల్లో జరిగిన కల్తీ దోషం, ల్యాబ్ రిపోర్టులుతప్పై పోతాయా? అని మాణిక్యరావు ప్రశ్నించారు.

పర్యావరణం - అధ్యయనం

దిక్సూచి
DIKSUCHI

పర్యావరణాన్ని ఆంగ్లంలో ఎన్విరాన్‌మెంట్ అంటారు. ఈ పదాన్ని ఫ్రెంచ్ భాష నుంచి గ్రహించారు. ఫ్రెంచ్‌లో ఎన్విరానర్ అంటే చుట్టూ ఆవరించి ఉండటం లేదా చుట్టుకొని ఉండటం అని అర్థం.

నిర్వచనాలు: మనచుట్టూ ఆవరించి ఉన్న గాలి, నీరు, నేల, జంతువులు, వృక్షాలు అనగా జీవ, నిర్జీవ వ్యవస్థల సమ్మేళనాన్ని 'పర్యావరణం' అంటారు. (లేదా) మానవుని చుట్టూ పరిసరాలు ఏర్పడటానికి కారణమయ్యే సాంఘిక, ఆర్థిక, జీవ, భౌతిక రసాయనిక కారకాల సమ్మేళనాన్ని పర్యావరణం అంటారు.

డగ్లస్, హాలెండ్: జీవరాశుల జీవితాన్ని, స్వభావాన్ని, ప్రవర్తనను, అభివృద్ధిని, పరిపక్వతను ప్రభావితం చేసే అన్ని బాహ్య శక్తులు, ప్రభావాలు, పరిస్థితుల సమిష్టి స్వరూపాన్ని వర్ణించడానికి పర్యావరణం అనే పదాన్ని ఉపయోగిస్తారు.

- **ఎ.గౌడై:** తన గ్రంథం ద నేచర్ ఆఫ్ ద ఎన్విరాన్‌మెంట్‌లో భౌతిక పరిణామాలే పర్యావరణమని, దానిని ప్రభావితం చేసే వారిలో మానవుడు అతి ముఖ్యమైన వాడని చెప్పారు.
- **బోరింగ్:** ఈయన పిండోత్పత్తి నుంచి మృత్యువు వరకు వ్యక్తి పొందే భౌతిక స్పందనల సమ్మేళనమే పర్యావరణమని చెప్పారు.

ప్రపంచవ్యాప్తంగా పర్యావరణంపై అవగాహన కలిగించేందుకు 1974 నుంచి ఏటా జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని నిర్వహించాలని ఐక్యరాజ్యసమితి నిర్ణయించింది.

పర్యావరణ అనుఘటకాలు

పర్యావరణం, జీవులు, నిర్జీవులు అనే రెండు ప్రాకృతికమైన అనుఘటకాలతో నిండి ఉంటుంది. పర్యావరణంలో రెండు అనుఘటకాలు ఉంటాయి. అవి-

ఎ) **జీవ అనుఘటకాలు:** వృక్షాలు, జంతువులు, సూక్ష్మజీవులు మొదలైనవి.

బి) **నిర్జీవ అనుఘటకాలు:** ఇవి మూడు రకాలు

1) **శీతోష్ణస్థితిపరమైనవి:** కాంతి, ఉష్ణం, వర్షపాతం మొదలైనవి.

2) **భౌతికపరమైనవి:** గాలి, నేల(మైదానాలు, పీఠభూములు, లోయలు మొదలైనవి), నీరు.

3) **రసాయనికపరమైనవి:** సేంద్రీయపరమైన కార్బోహైడ్రేట్స్, ప్రోటీన్స్, లిపిడ్స్, నిరేంద్రీయ పరమైన సోడియం, పొటాషియం, కాల్షియం, ఫాస్ఫరస్ మొదలైనవి.

పర్యావరణం - వర్గీకరణ

దీనిని మూడు రకాలుగా వర్గీకరించవచ్చు.

1) మానవ నిర్మిత పర్యావరణం/ కృత్రిమ పర్యావరణం

2) సహజసిద్ధ పర్యావరణం

1) మానవ నిర్మిత పర్యావరణం: మానవ నిర్మిత పర్యావరణాన్ని సామాజిక - సాంస్కృతిక పర్యావరణం అంటారు. సహజంగా ఏర్పడినవి కాకుండా మానవుడు తయారు చేసిన లేదా నిర్మించిన ఆవరణాన్ని మానవ నిర్మిత పర్యావరణంగా చెప్పుకోవచ్చు. ఉదాహరణకు పంట పొలాలు, అక్వేరియాలు, పూల తోటలు, చేపల చెరువులు, విద్యాసంస్థలు, పార్కులు, వాణిజ్య సంస్థలు మొదలైన వాటిని మానవ నిర్మిత పర్యావరణంగా పరిగణించవచ్చు.

2) సహజసిద్ధ పర్యావరణం: సౌర మండలంలో ఏ గ్రహానికి లేని విశిష్ట లక్షణం భూ మండలానికి ఉంది. జీవరాశికి అనువైన వాతావరణం ఒక్క భూ మండలానికే ఉంది. మన చుట్టూ ఉండే గాలి, నీరు, వివిధ జీవరాశులు అంటే మానవులు, జంతువులు, వృక్షాలు, పక్షులు, క్రిమికీటకాలు, సూక్ష్మజీవులు మొదలైన వాటిని కలిపి సహజసిద్ధ పర్యావరణం అంటారు. మానవుని ప్రమేయం లేకుండా భూమిపై గల అనుకూల శీతోష్ణస్థితి ప్రభావాల కారణంగా ఏర్పడినదే 'సహజసిద్ధ పర్యావరణం' అంటారు.



పోటీ పరీక్షల ప్రత్యేకం
ఇండియన్ జాగ్రఫీ

సహజసిద్ధ పర్యావరణాన్ని వాటి స్థితిని బట్టి నాలుగు రకాలుగా విభజించారు.

ఎ) వాతావరణం బి) జలావరణం

సి) శిలావరణం డి) జీవావరణం

ఎ) **వాతావరణం:** ఈ పదాన్ని గ్రీకు పదాలైన Atoms (vapour), Sphaira (Sphere) ఆవరణం నుంచి ఉద్భవించింది. గ్రీకుభాషలో అట్మాస్ అంటే గాలి/ఆవిరి అని అర్థం. ఈ ఆవరణాన్ని ఆంగ్లంలో అట్మాస్ఫియర్ అంటారు. భూమి పైభాగాన్ని కప్పి ఉన్న దుమ్ము, ధూళి, వాయువుల మిశ్రమాన్ని వాతావరణం అంటారు(లేదా) భూమిపై వ్యాపించి ఉన్న గాలి పొరను వాతావరణం అంటారు.

- భూమి చుట్టూ వాతావరణం లేకుంటే అంతరిక్షం నుంచి వెలువడే కాస్మిక్ కిరణాలు, సౌర కిరణాలు భూమిపై ప్రసరించి అన్ని గ్రహాల వలే ఒక ఉష్ణగోళంగా మారిపోయి, జీవరాశులకు ఆవాసం లేకుండా పోయేది. భూగోళం చుట్టూ వాతావరణం ఉండటం వల్ల జీవరాశి మనుగడకు అనుకూలమైన పరిస్థితులు ఏర్పడ్డాయి. కాబట్టి సహజంగా వాతావరణంలో ఉన్న ఆక్సిజన్, నైట్రోజన్, కార్బన్ డై ఆక్సైడ్, నీటి ఆవిరి మొదలైన వాటికి జీవ వైవిధ్యంలో కీలకపాత్ర ఉంది.
- వీటితోపాటు వాతావరణంలో దుమ్ము, ధూళి, లవణ కణాలు, సూక్ష్మ కణ రూపంలో ఉండి వాతావరణ ప్రక్రియల్లో ప్రాముఖ్యాన్ని సంతరించుకున్నాయి.
- వాతావరణం గురించి అధ్యయనం చేసే శాస్త్రాన్ని మెటరాలజీ అంటారు.
- వాతావరణం మనల్ని వెచ్చగా ఉంచుతుంది. ఇది భూ ఉపరితల ఉష్ణోగ్రతలను నియంత్రిస్తుంది. తీవ్రమైన పగలు - రాత్రి ఉష్ణోగ్రత వ్యత్యాసాలను తగ్గిస్తుంది.
- గాలి, వర్షం, మంచు మొదలైన అంశాలు, వాతావరణంపైనే ఆధారపడతాయి. వర్షం, గాలులు లేకుంటే జీవుల మనుగడ కష్టమవుతుంది. ఈ విధులే కాకుండా వాతావరణం సూర్యుని నుంచి విడుదలయ్యే హానికర అతి నీలలోహిత కిరణాల వల్ల కలిగే నష్టాన్ని నివారించడంలో సహాయపడుతుంది.
- ప్రపంచ వాతావరణ దినోత్సవం మార్చి 23(1950 నుంచి మొదలు)
- **ప్రపంచ వాతావరణ దినోత్సవం 2021 థీమ్:** పర్యావరణ వ్యవస్థ పునరుద్ధరణ
- **ఉద్దేశం:** పర్యావరణ వ్యవస్థ పునరుద్ధరణకు చెట్లను చురుకుగా నాటడం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించడం, పెరుగుతున్న కాలుష్య స్థాయిని తగ్గించడం.

వాతావరణం లక్షణాలు

- దీనికి రంగు, రుచి, వాసనలు ఉండవు. అయితే ఇది వాసనలను శబ్దాలను, ఒకచోట నుంచి మరో చోటకు మోసుకెళ్తుంది.
- ఇది పారదర్శకమైన లక్షణాన్ని కలిగి స్థితిస్థాపక శక్తిని కలిగి ఉంటుంది.
- భూమిని ఆవరించి ఉండటంతో సూర్యుని నుంచి వెలువడే హానికరమైన అతి నీలలోహిత కిరణాలను భూమిని చేరనీయకుండా జీవజాతిని రక్షిస్తుంది.
- వాతావరణంలో చోటుచేసుకుంటున్న మార్పులకు సంబంధించి వాతావరణంపై అధ్యయనం చేసేందుకు 1950 మార్చి 23న 180 దేశాల సభ్యత్వంతో ప్రపంచ వాతావరణ సంస్థను ప్రారంభించారు. ఈ సంస్థ ఏర్పడిన రోజును ప్రపంచ వాతావరణ దినోత్సవంగా నిర్ణయించారు. యూఎస్ఎస్ఓ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ఈ దినోత్సవం జరుగుతుంది.



వి.వెంకట్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

నవ్య | చిత్రజ్యోతి

నవ్వుతూ జీవించడం నాన్న నేర్పించారు

నాగార్జున

మహానటుడు అక్కినేని నాగేశ్వరరావు శత జయంతి సందర్భంగా నిర్వహిస్తున్న 'కింగ్ ఆఫ్ ద సిల్వర్ స్క్రీన్ ఫిల్మ్ ఫెస్టివల్'ను శుక్రవారం అభిమానులు, కుటుంబ సభ్యుల సమక్షంలో ప్రారంభించారు అక్కినేని నాగార్జున. హెరిటేజ్ ఫౌండేషన్, ఎన్.ఎఫ్.డీ.సి. నేషనల్ ఫిల్మ్ ఆర్కైవ్స్ సహకారంతో 31 నగరాల్లో ఈ ఫిల్మ్ ఫెస్టివల్ నిర్వహిస్తున్నారు. 'దేవదాసు' చిత్రంతో ఫెస్టివల్ ప్రారంభమైంది. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ 'నవ్వుతూ జీవించడాన్ని నాన్న మాకు నేర్పించారు. అందుకే ఆయన పేరు తలచుకుని నవ్వుతుంటాం. ఈ ఫెస్టివల్ నిర్వహిస్తున్న శివేంద్ర సింగ్ దుంగార్పూర్‌కు ధన్యవాదాలు. వాళ్లు సెలెక్ట్ చేసిన చిత్రాల ప్రింట్స్ చక్కని క్వాలిటీతో ఉన్నాయి. నార్త్‌లో ఈ ఫెస్టివల్‌కు మంచి స్పందన వస్తోందని శివేంద్ర చెప్పారు. నాన్నగారి శత జయంతి రోజున పోస్టల్ డిపార్ట్‌మెంట్ ప్రత్యేక స్టాంప్ విడుదల చేయడం ఆనందంగా ఉంది. అలాగే తెలుగు రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాల నుంచి నాన్నగారి సీనియర్ అభిమానులు హైదరాబాద్ వచ్చారు. వారికి కూడా ధన్యవాదాలు' అని చెప్పారు. వెంకట్ అక్కినేని మాట్లాడుతూ 'నాన్నగారి శత జయంతి రోజున ప్రభుత్వం పోస్టల్ స్టాంప్ విడుదల చేసింది. బాపుగారు గీసిన ఫొటోతో స్టాంప్ రూపొందింది. ఈ రోజే స్టాంప్ రిలీజ్ అయ్యేలా ప్లాన్ చేసిన కేంద్రమంత్రి జ్యోతిరాదిత్య సింధియాకు కృతజ్ఞతలు' అన్నారు. కేంద్రసమాచార శాఖ కార్యదర్శి సంజయ్ జాజు మాట్లాడుతూ 'నవంబర్‌లో గోవాలో నిర్వహించే అంతర్జాతీయ ఫిల్మ్ ఫెస్టివల్‌లో అక్కినేని చిత్రాలను ప్రదర్శిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో అక్కినేని కుటుంబ సభ్యులతో పాటు పలువురు చిత్ర ప్రముఖులు పాల్గొన్నారు.







చిరంజీవికి అక్కినేని అవార్డ్

మెగాస్టార్ చిరంజీవికి ఏయన్నార్ జాతీయ అవార్డ్ ఇవ్వనున్నట్లు హీరో నాగార్జున శుక్రవారం ప్రకటించారు. వచ్చే నెల 28న ఈ అవార్డ్‌ను ఆలిండియా మెగాస్టార్ అమితాబ్ చేతుల మీదుగా అందజేస్తామని ఆయన తెలిపారు. ఇకపై రెండేళ్లకు ఒకసారి ఈ అవార్డ్‌ను ప్రదానం చేయనున్నట్లు వెల్లడించారు. ఈ విషయం చెప్పగానే చిరంజీవి ఎమోషనల్ అయ్యారనీ, ఇంతకంటే పెద్ద అవార్డ్ లేదన్నారని నాగార్జున చెప్పారు.లుగు చిత్ర పరిశ్రమలోనే కాకుండా భారతీయ చలన చిత్ర పరిశ్రమకు విశేష సేవలు అందించిన చిత్ర ప్రముఖులకు తన పేరుతో జాతీయ అవార్డ్ ఇచ్చి సత్కరించాలని అక్కినేని తన పేరుతో జాతీయ అవార్డ్ ప్రారంభించి తొలిసారిగా 2006లో బాలీవుడ్ నటుడు దేవానంద్‌కు ఇచ్చారు. ఏటా క్రమం తప్పకుండా అవార్డులు ఇవ్వడానికి టి.సుబ్బరామిరెడ్డి అధ్యక్షుడిగా రూ.కోటి మూలధనంతో అక్కినేని ఇంటర్నేషనల్ ఫౌండేషన్‌ను ఏర్పాటు చేశారు.



మళ్లీ కెమెరా ముందుకు..

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రిగా కీలక బాధ్యతలు నిర్వహిస్తున్న పవన్‌కల్యాణ్ గతంలో తాను అంగీకరించిన చిత్రాలను పూర్తి చేయాలని నిర్ణయించుకున్నారు. 'హరిహర వీరమల్లు' చిత్రం మొదటి భాగంలో మిగిలిన షూటింగ్ చేయడానికి సమయం కేటాయించారు. ఈ నెల 23 నుంచి విజయవాడలో ఈ సినిమా కొత్త షెడ్యూల్ మొదలవుతుంది. హాలీవుడ్ యాక్షన్ కొరియోగ్రాఫర్ నిక్ పావెల్ సారథ్యంలో భారీ యుద్ధ సన్నివేశం చిత్రీకరించనున్నట్లు నిర్మాత దయాకరరావు చెప్పారు. ఇంతకు మునుపెన్నడూ చూడని స్థాయిలో ఈ యుద్ధ సన్నివేశాలు చిత్రీకరించడానికి దర్శకుడు జ్యోతికృష్ణ ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. నిధి అగర్వాల్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ సినిమాలో బాలీవుడ్ నటులు బాబీ డియోల్, అనుపమ్ ఖేర్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఏ.ఎం.రత్నం ఈ సినిమాకు సమర్పకుడు.

కె.బాలచందర్ స్త్రీలోలుడు

\- గాయని సుచిత్ర





తమిళ దర్శక శిఖరం కె.బాలచందర్ ఓ స్త్రీలోలుడు అని గాయని, నటి సుచిత్ర సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆయన జీవించివున్నంతకాలం కామవాంఛతో రగిలిపోయారంటూ ఇటీవల ఓ యూట్యూబ్ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. కె.బాలచందర్ చనిపోయేంత వరకు ఒక 'లస్ట్‌మేన్'గా ఉన్నారు. మహిళలను తప్పుడు దృష్టికోణంలోనే చూశారు. వారిపట్ల అసభ్యంగా నడుచుకున్నారు. ఆయన గురించి అనేక మందికి తెలుసు. నన్ను కూడా కొందరు ఫామ్‌హౌస్‌లకు రమ్మని పిలిచారు. కానీ, నేను వెళ్ళలేదు' అని చెప్పారు. ఆమె ఆరోపణలను తమిళ చిత్ర దర్శకుల సంఘం, దక్షిణ భారత సినీ రచయితల సంఘం తీవ్రంగా ఖండించాయి. తమిళ చిత్రపరిశ్రమకు ఎంతో మేలు చేసి, అనేక అవార్డులు అందుకుని, అనేకమంది యువ దర్శకులకు మార్గనిర్దేశం చేసిన కె.బాలచందర్‌ను ఉద్దేశించి సుచిత్ర చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్టు సౌత్ ఇండియన్ ఫిల్మ్ రైటర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు, సీనియర్ దర్శక నటుడు కె.భాగ్యరాజ్ విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. అలాగే, కోలీవుడ్ సినీ దర్శకుల సంఘం అధ్యక్షుడు ఆర్.వి.ఉదయకుమార్ విడుదల చేసిన ప్రకటనలో, 'భౌతికంగా మన మధ్యలేని గొప్ప వ్యక్తి గురించి ఇలా మాట్లాడి, వారి కుటుంబ సభ్యులను మనోవేదనకు గురిచేయడం పట్ల విచారం వ్యక్తం చేస్తున్నాం' అని పేర్కొన్నారు.

\- చెన్నై (ఆంధ్రజ్యోతి)

ఓటుకు నోటు కేసు బదిలీకి సుప్రీం తిరస్కృతి!

- కేసు దర్యాప్తులో జోక్యం వద్దని రేవంత్‌కు ఆదేశం
- క్షమాపణలను అంగీకరించిన ధర్మాసనం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): ఓటుకు నోటు కేసును వేరే రాష్ట్రానికి బదిలీ చేయడానికి సుప్రీంకోర్టు నిరాకరించింది. స్పష్టమైన ఆధారాలు లేకుండా కేవలం ఊహాజనితమైన అంశాలతో పిటిషన్ వేశారని ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఈ కేసులో పిటిషనర్లు ప్రాసిక్యూషన్‌పై పూర్తి విశ్వాసం వ్యక్తం చేసినందున ఈ కేసు విచారణను వేరే రాష్ట్రానికి బదిలీ చేయాల్సిన అవసరం లేదని అభిప్రాయపడింది. అలాగే సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి నేతృత్వంలో దర్యాప్తు చేయాలన్న పిటిషనర్ల అభ్యర్థనను తోసిపుచ్చింది. ఓటుకు నోటు కేసును మధ్యప్రదేశ్‌కు బదిలీ చేయాలని ఈ ఏడాది జనవరి 31న బీఆర్ఎస్ నేతలు జగదీశ్‌రెడ్డి, మహ్మద్ అలీ, సత్యవతి రాథోడ్, కల్వకుంట్ల సంజయ్ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను సోమవారం జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ కేవీ విశ్వనాథన్‌లతో కూడిన ద్విసభ్య ధర్మాసనం విచారించింది. కేసు విచారణలో ఎటువంటి పరిస్థితుల్లోనూ జోక్యం చేసుకోవద్దని రేవంత్‌రెడ్డిని ఆదేశించింది. ఇక నుంచి కేసు విచారణను సీఎంకు నివేదించవద్దని ఏసీబీ డీజీని ఆదేశించింది. ప్రతివాది అయిన సీఎం రేవంత్‌రెడ్డి ఈ కేసు విచారణలో జోక్యం చేసుకుంటే మళ్లీ కోర్టును ఆశ్రయించే అవకాశం కల్పిస్తున్నట్లు పేర్కొంది. ఇదే సందర్భంలో ట్రయల్ కోర్టు కేసు విచారణను పారదర్శకంగా చేపట్టాలని ఆదేశించింది.

రేవంత్.. క్షమాపణలు స్వీకరిస్తున్నాం

ఢిల్లీ మద్యం కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు సుప్రీంకోర్టు బెయిల్ ఇవ్వడంపై రేవంత్‌రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ గతంలో ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. శుక్రవారం కేసు విచారణ సందర్భంగా మరోసారి ఆ అంశం ప్రస్తావన వచ్చింది. రేవంత్‌రెడ్డి ఒకసారి సోషల్ మీడియా వేదికగా, మరోసారి బహిరంగంగా రెండుసార్లు సుప్రీంకోర్టుకు క్షమాపణలు చెప్పారని రోహత్గీ ధర్మాసనం దృష్టికి తీసుకొచ్చారు. రాజ్యాంగబద్ధ హోదాలో ఉన్న వ్యక్తులు జాగ్రత్తగా వ్యవహరించాలని కోర్టు మరోసారి హితవు పలికింది. ప్రజాస్వామ్యంలోని 3 కీలక వ్యవస్థలు తమ పరిధిలోని రాజ్యాంగ విధులను నిర్వర్తించాలని సూచించింది.

టిడ్కో సముదాయాలు ఇక 'ఎన్టీఆర్ నగర్'లు

అమరావతి, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో టిడ్కో ఇళ్ల కాలనీలకు ఇక నుంచి పీఎంఏవై-ఎన్టీఆర్ నగరాలుగా పేరు మార్చనున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా టిడ్కో ఇళ్ల నిర్మాణాలను అప్పట్లో టీడీపీ ప్రభుత్వం నిర్మించింది. వైసీపీ సర్కార్ వచ్చిన తర్వాత వాటికి వైఎస్ఆర్ జగనన్న నగరాలుగా పేరు పెడుతూ అప్పట్లో మున్సిపల్‌శాఖ ఆదేశాలిచ్చింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో తిరిగి ఈ కాలనీలకు ఎన్టీఆర్ నగర్‌లుగా మార్చారు.

చంచల్‌గూడ జైలుకు జానీ మాస్టర్

- రాజేంద్రనగర్ కోర్టులో హాజరుపరిచిన పోలీసులు
- దురుద్దేశంతోనే బాలికను అసిస్టెంట్‌గా చేర్చుకున్నాడు
- చేరిన నెలలోపే ముంబైకి తీసుకెళ్లి అత్యాచారం
- రిమాండ్ రిపోర్టులో వెల్లడి



పోలీసు వాహనంలో జానీ మాస్టర్

హైదరాబాద్ సిటీ/ రాజేంద్రనగర్/నార్సింగి, సెప్టెంబర్ 20 (ఆంధ్రజ్యోతి): అత్యాచారం కేసులో అరెస్టయిన ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ అలియాస్ షేక్ జానీ బాషా(42)ను పోలీసులు చంచల్‌గూడ జైలుకు తరలించారు. ఆయన్ను గోవా నుంచి నగరానికి తీసుకొచ్చిన సైబరాబాద్ ఎస్ఓటీ, నార్సింగి పోలీసులు.. శుక్రవారం మధ్యాహ్నం ఒకటిన్నరకు రాజేంద్రనగర్ సర్కిల్ ఉప్పర్‌పల్లిలోని 13వ అదనపు మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు రెండో అదనపు జూనియర్ సివిల్ జడ్జి ముందు హాజరు పరిచారు. పోలీసులు సమర్పించిన ఆధారాలను పరిశీలించి, ఇరువర్గాల వాదనలూ విన్న న్యాయమూర్తి.. అక్టోబర్ 3 వరకు (14 రోజుల) రిమాండ్ విధించారు. అనంతరం జానీ మాస్టర్‌ను అత్తాపూర్ జాయ్ హాస్పిటల్ తీసుకెళ్లి అక్కడ వైద్య పరీక్షలు చేయించిన పోలీసులు.. చంచల్‌గూడ జైలుకు తరలించారు. కాగా.. రిమాండ్ రిపోర్టులో పోలీసులు విస్తుపోయే వెల్లడించారు. జానీమాస్టర్ దురుద్దేశంతోనే బాధితురాలిని అసిస్టెంట్ కొరియోగ్రాఫర్‌గా తీసుకున్నట్లు తెలిపారు. ఆమెకు ప్రముఖ డ్యాన్స్ షోలో పాల్గొనే అవకాశం రావడంతో 2017లో నగరానికి వచ్చిందని.. తర్వాత జానీ మాస్టర్ వద్ద అసిస్టెంట్ కొరియోగ్రాఫర్‌గా చేరిందని తెలిపారు. 2019, డిసెంబర్ 15 నుంచి జానీ మాస్టర్ వద్దే పనిచేస్తూ అల్కాపురికాలనీలో ఉంటోందని.. ఆ సమయంలో ఇద్దరూ ఒక సూపర్ హిట్ సినిమాకు పనిచేశారని పేర్కొన్నారు. ఆ సినిమా పని నిమిత్తం 2020 జనవరి 10న (అంటే చేరిన నెలరోజుల్లోపే) జానీ మాస్టర్, బాధితురాలు, మరో ఇద్దరు సహాయకులు ముంబై వెళ్లారని.. ఆ రోజు రాత్రి 12 గంటలకు బాధితురాలిని ఆధార్‌కార్డు, ఇతర డాక్యుమెంట్లు తీసుకొని తన గదికి రావాలని ఆదేశించిన మాస్టర్.. ఆమె గదిలోకి రాగానే గడియ పెట్టి అత్యాచారం చేశాడని.. అప్పటికీ బాలిక వయసు 16 ఏళ్లని తెలిపారు. అందుకే జానీమాస్టర్‌పై పోక్సో చట్టం కింద కూడా కేసు పెట్టినట్టు వెల్లడించారు. హోటల్ గదిలో జరిగినదాని గురించి ఎవరికైనా చెప్తే ఉద్యోగం నుంచి తొలగించడంతోపాటు పరిశ్రమలోనే లేకుండా చేస్తానంటూ బాధితురాలిని జానీమాస్టర్ బెదిరించినట్టు తెలిపారు. భయపడిన బాధితురాలు మిన్నకుండా ఉండిపోయిందన్నారు. చెప్పినట్టు వినకుంటే షూటింగ్ లొకేషన్‌లో అందరి ముందూ అసభ్యకరంగా మాట్లాడి అవమానించేవాడని.. మతం మార్చుకొని తనను పెళ్లి చేసుకోవాలంటూ ఆమెపై ఒత్తిడి కూడా తెచ్చేవాడని వెల్లడించారు. రోజురోజుకూ అతని వేధింపులు ఎక్కువ అవడంతో ఆమె సొంతగా పనిచేయడం ప్రారంభించిందని.. దీంతో ఒకరోజు జానీమాస్టర్, ఆయన భార్య ఆమె ఇంటికి వెళ్లారని, బాధితురాలి చెంపపై మాస్టర్ భార్య కొట్టారని.. కొంత మంది గుర్తుతెలియని వ్యక్తులు బాధితురాలిపై దాడికి యత్నించారని, ఏదో పార్సిల్ పంపి భయపెట్టాలని చూశారని పోలీసులు పేర్కొన్నారు. తనపై జరుగుతున్న అకృత్యాల గురించి బాధితురాలు.. జానీ మాస్టర్ వద్ద పనిచేస్తున్న మరో అసిస్టెంట్‌కు చెప్పుకొందని, అతని సూచన మేరకే పోలీసులకు ఫిర్యాదు చేసిందని తెలిపారు.

పీహెచ్‌సీ వైద్యులు విధుల్లో చేరాలి: కమిషనర్

అమరావతి, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): ప్రజారోగ్య సేవలు నిత్యావసర, అత్యవసరమైనవి అయినందున పీహెచ్‌సీ వైద్యులంతా వెంటనే విధుల్లో చేరాలని ఆరోగ్యశాఖ కమిషనర్ పి.హరికిరణ్ కోరారు. ఈ మేరకు పీహెచ్‌సీ వైద్యులకు, డా.యూనస్‌కు ఆయన లేఖ రాశారు. ఇన్‌సర్వీస్ రిజర్వేషన్‌కు సంబంధించి పీహెచ్‌సీ డాక్టర్లు తమ ఆందోళనలను తిరిగి ప్రారంభిస్తారంటూ పీహెచ్‌సీ వైద్యుల సంఘం అధ్యక్షుడు డా.యూనస్ మీర్ ఆరోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబుకు లేఖ అందించారు. దానిపై స్పందించిన ఆరోగ్య శాఖ కమిషనర్ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని విధుల్లో చేరాలని తిరిగి లేఖ రాశారు. పీహెచ్‌సీ వైద్యుల సంఘం అధ్యక్షుడు తన లేఖలో వాడిన భాష, ఆందోళన కార్యక్రమాల కొనసాగింపు ప్రతిపాదన ఈనెల 18న ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ ఆధ్వర్యంలో జరిగిన చర్చల స్ఫూర్తికి విరుద్ధంగా ఉందన్నారు.

ఒకేరోజు 1.03కోట్ల పుస్తకాల పంపిణీ

అమరావతి, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): పాఠశాలల్లోని విద్యార్థులకు రెండో సెమిస్టర్ పుస్తకాలను ఒకేరోజు పంపిణీ చేయాలని పాఠశాల విద్యాశాఖ నిర్ణయించింది. రెండో సెమిస్టర్‌కు సంబంధించిన 1.03కోట్ల పుస్తకాలను ఈనెల 30న పంపిణీ చేయనున్నారు. ఇప్పటికే మండల పాయింట్లకు పుస్తకాలు చేరుకున్నాయని, 28లోగా పాఠశాలలకు చేరుకుంటాయని పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ వి.విజయరామరాజు తెలిపారు. 30న పంపిణీ ఈ ప్రక్రియను ఆర్జేడీలు, డీఈవోలు, ఎంఈవోలు పర్యవేక్షించాలని సూచించారు.

నాపై పరువు నష్టం కేసు కొట్టివేయండి

- హైకోర్టుకు జగన్... ఎల్లుండి విచారణ

అమరావతి, సెప్టెంబరు 20(ఆంధ్రజ్యోతి): విజయవాడ ఎంపీ, ఎమ్మెల్యేల ప్రత్యేక కోర్టులో మంత్రి నారాయణ తనపై వేసిన పరువు నష్టం కేసును కొట్టివేయాలని కోరుతూ మాజీ సీఎం జగన్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ వ్యాజ్యం సోమవారం హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వీఆర్‌కె కృపాసాగర్ వద్ద విచారణకు రానుంది. రాజధాని భూముల వ్యవహారంలో తన పరువుకు భంగం కలిగించేలా వార్త ప్రచురించారని పేర్కొంటూ 2018లో మంత్రి నారాయణ, విజయవాడ ఎంపీ, ఎమ్మెల్యేల ప్రత్యేక కోర్టులో జగన్మోహన్‌రెడ్డి, తదితరులపై పరువు నష్టం కేసు వేశారు. ఈ కేసులో కోర్టు పలుసార్లు సమన్లు జారీ చేసినా జగన్ వాటిని అందుకోలేదు. పాస్‌పోర్టు పునరుద్ధరణ నిమిత్తం ఎన్‌వోసీ కోసం ఇటీవల ఆయన విజయవాడ కోర్టును ఆశ్రయించగా, ఎన్‌వోసీ జారీకి షరతులు విధించింది. ఈ ఉత్తర్వులను హైకోర్టు కూడా సమర్థించింది. పరువునష్టం కేసులో ప్రజాప్రతినిధుల కోర్టు జగన్‌కు తాజాగా సమన్లు ఇచ్చింది. విచారణను ఈ నెల 29కి వాయిదా వేసింది. దీంతో పరువు నష్టం కేసును కొట్టివేయాలని కోరుతూ జగన్ హైకోర్టును ఆశ్రయించారు.

విద్యార్థినులకు డైట్ చార్జీల పెంపు

కర్నూలు సిల్వర్ జూబ్లీ కళాశాల, కలికిరి, కంచికర్ల సాంఘిక సంక్షేమ గురుకుల డిగ్రీ కాలేజీల్లోని విద్యార్థినులకు డైట్ చార్జీలు పెంచుతూ ఉన్నత విద్యాశాఖ శుక్రవారం ఉత్తర్వులు జారీచేసింది. రూ.1,400 నుంచి రూ.1,600కు పెంచింది.

నా ఆరోపణలు అవాస్తవం

- ఎమ్మెల్యే ఆదిమూలంపై కేసులో హైకోర్టుకు బాధిత మహిళ వెల్లడి
- కేసు కొట్టేయాలంటూ అఫిడవిట్.. తీర్పును రిజర్వ్ చేసిన కోర్టు
- ఈ నెల 25న నిర్ణయం ప్రకటిస్తామని వెల్లడి

అమరావతి, సెప్టెంబరు 20(ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలంపై నమోదైన లైంగిక వేధింపుల కేసులో శుక్రవారం అనూహ్య పరిణామం చోటు చేసుకొంది. ఎమ్మెల్యే లైంగికంగా వేధించాడని కేసు పెట్టిన మహిళ స్వయంగా హైకోర్టు ముందు హాజరై పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో తాను చేసిన ఆరోపణలు, ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్న అంశాలు అన్నీ అవాస్తవమేనని న్యాయస్థానానికి నివేదించారు. ఈ మేరకు న్యాయవాదితో నోటరీ చేసిన అఫిడవిట్ దాఖలు చేశామని ఆమె తరఫు న్యాయవాది జితేందర్ కోర్టుకు దృష్టికి తీసుకొచ్చారు. న్యాయస్థానం సైతం ఫిర్యాదుదారును పిలిచి మాట్లాడగా వాస్తవాలను వివరిస్తూ అఫిడవిట్ వేశానని, ఆదిమూలంపై నమోదు చేసిన తప్పుడు కేసును కొట్టివేయాలని కోరారు. ఈ వివరాలు పరిగణనలోకి తీసుకున్న న్యాయమూర్తి జస్టిస్ వీఆర్‌కే కృపాసాగర్ ఈ నెల 25న తగిన ఉత్తర్వులు జారీ చేస్తామని ప్రకటించారు. అప్పటివరకు ఆదిమూలంపై తొందరపాటు చర్యలు తీసుకోవద్దని పోలీసులను ఆదేశించారు. సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం తనపై పలుమార్లు లైంగికదాడి చేసి, అత్యాచారానికి పాల్పడ్డారంటూ సత్యవేడు నియోజకవర్గానికి చెందిన ఓ మహిళ ఈ నెల 5న ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా తిరుపతి తూర్పు పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసును కొట్టివేయాలని కోరుతూ టీడీపీ నుంచి సస్పెండ్ అయిన సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలం హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. ఈ వ్యాజ్యం శుక్రవారం విచారణకు రాగా ఫిర్యాదుదారు నేరుగా కోర్టుకు హాజరయ్యారు. ఆదిమూలం తరఫున సీనియర్ న్యాయవాది సి.రఘు వాదనలు వినిపిస్తూ... 'పిటిషనర్ ప్రస్తుతం ఎమ్మెల్యేగా ఉన్నారు. ఆయనపై కేసు నమోదులో పోలీసులు చట్ట నిబంధనలు అనుసరించలేదు. మహిళా పోలీసు అధికారిణి కేసు నమోదు చేయాల్సి ఉండగా, పురుష అధికారి కేసు పెట్టారు. ఫిర్యాదు ఆధారంగా నమోదు చేసిన సెక్షన్లు పిటిషనర్‌కు వర్తించవు. జూలై, ఆగస్టు నెలల్లో ఘటన జరిగితే సెప్టెంబరు 5న ఫిర్యాదు చేశారు. మూడో వ్యక్తి చేసిన ఒత్తిడితోనే మహిళ కేసు పెట్టింది. ఈ అంశాలను పరిగణనలోకి తీసుకొని కేసును కొట్టివేయాలి' అని కోరారు. బాధిత మహిళ తరఫున న్యాయవాది జితేందర్ వాదనలు వినిపిస్తూ... పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్న అంశాలు అన్నీ అవాస్తవమేనని బాధితురాలు కోర్టులో అఫిడవిట్ దాఖలు చేశారన్నారు. దానిని పరిగణనలోకి తీసుకొని కేసును కొట్టివేయాలని కోరారు.

ముందస్తు బెయిలు మంజూరు చేయండి

- హైకోర్టును ఆశ్రయించిన కాంతిరాణా తాతా

అమరావతి, సెప్టెంబరు 20(ఆంధ్రజ్యోతి): ముంబయి సినీనటి కాదంబరి జెత్వానీ ఫిర్యాదు ఆధారంగా ఇబ్రహీంపట్నం పోలీసులు నమోదు చేసిన కేసులో తనకు ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ ఐపీఎస్ అధికారి కాంతిరాణా తాతా హైకోర్టును ఆశ్రయించారు. ఈ వ్యాజ్యం సోమవారం హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వీఆర్‌కె కృపాసాగర్ ముందు విచారణకు రానుంది. ఆ పిటిషన్‌లో... 'తన ఆధార్ కార్డు, ఇతర డాక్యుమెంట్లను ఫోర్జరీ చేశారని, తప్పుడు క్రిమినల్ కేసు పెట్టి పోలీసుల చేత అరెస్ట్ చేయించి వేధించాడని కుక్కల విద్యాసాగర్‌పై సినీనటి కాదంబరి జత్వాని ఇబ్రహీంపట్నం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు ఆధారంగా నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌లో నిందితులుగా కుక్కల విద్యాసాగర్, ఇతరులని పేర్కొన్నారు. ఈ కేసులో పోలీసులు తనను అరెస్ట్ చేసే అవకాశం ఉంది. ఫిర్యాదులో నాపై నిర్దిష్టంగా ఎలాంటి ఆరోపణలు లేవు. జత్వానిపై కేసు, ఇంటిలో సోదాలు, అరెస్టు వ్యవహారంలో చట్ట నిబంధనల ప్రకారమే నడుచుకున్నాం. ఈ వ్యవహారంలో ప్రభుత్వం ఇప్పటికే నన్ను ఏకపక్షంగా సస్పెండ్ చేసింది. వ్యాజ్యం తేలేవరకు మధ్యంతర ముందస్తు బెయిల్ మంజూరు చేయాలి' అని కాంతిరాణా తాతా కోరారు.

తెనాలి వార్తలు

◆ తెనాలి ◆ పొన్నూరు



ఆసుపత్రికి వచ్చిన మెడిసిన్ లోడ్‌ను స్టోర్‌రూమ్‌కు తరలిస్తున్న సిబ్బంది

తెనాలి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో
అందుబాటులోకి వైరల్ ఫీవర్ల మందులు

తెనాలి రూరల్, సెప్టెంబరు 20: వైరల్ ఫీవర్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో జిల్లా ప్రభుత్వవైద్యశాల్లో మెడిసిన్ కొరత ఏర్పడనుందని శుక్రవారం ప్రచురితమైన డెంగీ తగ్గుముఖం.. పెరిగిన వైరల్‌ఫీవర్ కేసులు కథనంలో ఆంధ్రజ్యోతి వెలుగు లోకి తెచ్చింది. దీనిపై ఉన్నతాధికారులు స్పందించారు. శుక్రవారం మధ్యాహ్నానికి ఆసుపత్రిలో అందుబాటులోలేని మందుల వివరాలను సేకరించి వాటిని గుంటూరు నుంచి తెనాలి జిల్లా ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. గుంటూరు నుంచి వచ్చిన మందులను సిబ్బంది స్టోర్‌రూమ్‌లో భద్రపరిచి రోగులకు వైద్యుల సూచనల మేరకు అందించనున్నారు.



పారిశుధ్య పనులను పర్యవేక్షిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ రాధిక, కమిషనర్ శేషన్న తదితరులు

స్వచ్ఛతా హీ సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి
● మున్సిపల్ చైర్‌పర్సన్ రాధిక

తెనాలి, మారీసుపేట సెప్టెంబరు 20: స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో ప్రతిఒక్కరూ భాగస్వామ్యం కావాలని పట్టణ మున్సిపల్ చైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక పిలుపునిచ్చారు. నాజరుపేటలోని 9వ వార్డులో శుక్రవారం 4వ రోజు స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమాలను మున్సిపల్ చైర్‌పర్సన్ రాధిక, కమిషనర్ బండి శేషన్నలు ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ రాధిక మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు స్వచ్ఛతా హీ సేవ 2024 కార్యక్రమాలలో భాగంగా ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలను పట్టణంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. వార్డులోని మురుగు కాలువలోని వ్యర్థాలను, సిల్ట్‌ను తొలగించామన్నారు. కమిషనర్ శేషన్న మాట్లాడుతూ స్వచ్ఛ భారత్ మిషన్ ఆదేశాలతో రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఆదేశాలతో స్వచ్ఛత హీ సేవ కార్యక్రమాలలో భాగంగా ప్రత్యేక పారిశుధ్య పనులను ప్రజల భాగస్వామ్యంతో నిర్వహిస్తున్నామన్నారు. సుందర తెనాలి, స్వచ్ఛ తెనాలిగా రూపుదిద్దడానికి ప్రజలు సహకరించాలన్నారు. అనంతరం 23వ వార్డు, 39వ వార్డులో జరుగుతున్న స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలను పర్యవేక్షించి శానిటేషన్ అధికారులకు, సిబ్బంది పలు సూచనలు చేశారు. అనంతరం బుర్రిపాలెం రోడ్డులోని మాంటిస్సోరీ స్కూల్ విద్యార్థులకు శానిటేషన్‌పై అవగాహన సదస్సును నిర్వహించి, విద్యార్థులతో స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో పురపాలక సంఘానికి చెందిన పలు శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.



పతకాలు సాధించిన క్రీడాకారులతో కోచ్ సాయిరేవతి

పవర్ లిఫ్టింగ్ పోటీల్లో క్రీడాకారుల ప్రతిభ

తెనాలి అర్బన్, సెప్టెంబరు 20: రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన బెంచ్ ప్రెస్ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో తెనాలి క్రీడాకారులు ప్రతిభ చూపారు. తెనాలి క్విక్ ఫిట్‌నెస్ ఎరినా జిమ్‌లో విజేతలను శుక్రవారం కోచ్‌లు శివరామకిరణ్‌రాజు, సాయిరేవతిలు అభినందించారు. మహిళల జూనియర్, సీనియర్ విభాగంలో షానూన్ గోల్డ్‌మెడల్, సబ్ జూనియర్ విభాగంలో హిమహర్షిత, లహరి, వినయశ్రీ సిల్వర్ మెడల్, పురుషుల జూనియర్ విభాగంలో గుణశేఖర్ గోల్డ్‌మెడల్, కౌషిక్ సిల్వర్, బ్రాంచ్ మెడల్స్‌ను సాధించారు. 120కిలోల విభాగంలో జూనియర్, సీనియర్ విభాగాల్లో దేవేందర్‌రెడ్డి గోల్డ్ మెడల్ కైవసం చేసుకున్నాడు. జూనియర్ విభాగంలో రెండో స్ట్రాంగ్ ఉమెన్‌గా షానూన్ ఎంపికైంది.



ఫ్రైడే డ్రై డే అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్న మలేరియా అధికారులు

మలేరియాపై అప్రమత్తంగా ఉండండి
● సహాయ మలేరియా అధికారి ప్రభాకరరెడ్డి

తెనాలి, మారీసుపేట సెప్టెంబరు 20: పట్టణ ప్రజలు మలేరియాపై అప్రమత్తంగా ఉండాలని పట్టణ సహాయ మలేరియా అధికారి ప్రభాకరరెడ్డి అన్నారు. స్థానిక 16వ వార్డు చినరావూరుతోట, వైకుంఠపురం కాలనీలో శుక్రవారం ఫ్రైడే డ్రైడే అవగాహన కార్యక్రమాన్ని మలేరియా అధికారులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పట్టణ సహాయ మలేరియా అధికారి ప్రభాకరరెడ్డి పాల్గొని అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దోమకాటు వల్ల మలేరియా ఒకరి నుంచి మరొకరికి వ్యాప్తి చెందుతుందన్నారు. ముఖ్యంగా దోమలు నీటి నిల్వలో దోమ సంతతి వృద్ధిచెందుతుందని తెలిపారు. ఇంటి పరిసరాల పరిసరాల పరిశుభ్రతతో పాటు నీటి నిల్వలు లేకుండా చూడాలన్నారు. అనంతరం ఫ్రైడే డ్రై డే అవగాహన కరపత్రాలను పంచుతూ ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ దివి అనిత, సత్యనారాయణ, శ్యాంసన్ మలేరియా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఖాళీ కొబ్బరి బోండాలు రోడ్లపై వేయవద్దు
● మున్సిపల్ కమిషనర్ శేషన్న

తెనాలి, మారీసుపేట సెప్టెంబరు 20: పట్టణంలో కొబ్బరి బోండాం అమ్మకందారులు ఖాళీ కొబ్బరి బోండాలను రోడ్లపై వేయవద్దని ఆదేశించారు. పట్టణ పురపాలక సంఘ కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో శుక్రవారం మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న చిరువ్యాపారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిరువ్యాపారులు చెత్తను, వ్యర్థాలను రోడ్లపై వేయరాదన్నారు. ముఖ్యంగా ఖాళీకొబ్బరి బోండాలను రోడ్లపై వేయరాదని, వాటివలన ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలబారిన పడుతున్నారని అన్నారు. చెత్తను రోడ్లపై వేస్తే పురపాలక సంఘ చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఆరోగ్యాధికారి డాక్టర్ హెలెన్ నిర్మల, ఎంతః శ్రీనివాసరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ డి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న కమిషనర్ శేషన్న, ఎంహెచ్‌వో డాక్టర్ హెలెన్ నిర్మల తదితరులు

సంక్షేమ పథకాలు ప్రజలకందించటమే లక్ష్యం
● ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్



ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నరేంద్ర కుమార్

పొన్నూరు టౌన్, సెప్టెంబరు 20: ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రజలకు అందించటమే తమ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే, సంగం డెయిరీ చైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ అన్నారు. పొన్నూరు పట్టణంలోని డీవీసీ కాలనీలో శుక్రవారం ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని పురపాలక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డులలో పర్యటించిన నరేంద్ర కుమార్ ప్రజల ఇళ్లకు వెళ్లి వందరోజుల పాలనలో ప్రభుత్వంచేసిన కార్యక్రమాల కరపత్రాలను ప్రజలకు పంచిపెట్టారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో ప్రభుత్వ పథకాల లబ్ధిదారులతో మాట్లాడారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం అంటే ప్రజల కోసం ఉండాలి, పాలకులు అనేవాళ్లు ప్రజల కోసమే పనిచేయాలన్నారు. కానీ గత ఐదేళ్ల ప్రభుత్వంలో సామాన్య ప్రజల కష్టాలు చెప్పుకునే పరిస్థితి లేదన్నారు. అధికార యంత్రాంగం రాజకీయ నాయకుల కోసమే పనిచేశారన్నారు. ప్రజల ఆకాంక్షలు నేరవేర్చేలా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. మెగా డీఎస్సీ, రూ.వెయ్యి పెంచి పెన్షన్ల పంపిణీ, ప్రతి నెల 1వ తేదీనే వేతనాలు, ధాన్యం కొనుగోలు బకాయిల విడుదల, స్థానిక సంస్థలకు నిధులు, 175 అన్నక్యాంటీన్ల ప్రారంభం, ప్రజా వ్యతిరేక ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు వంటి కీలక నిర్ణయాలు ఈ 100 రోజులలో తీసుకున్నట్లు చెప్పారు. రాబోయే రోజులలో ఉచిత గ్యాస్ సిలెండర్ల పథకం అమలు చేయనున్నట్లు చెప్పారు. 2014-2019 మధ్య కాలంలో పేదలు కట్టుకున్న ఇళ్లకు వైసీపీ ప్రభుత్వం బిల్లులు చెల్లించకుండా ఐదేఇబ్బందులకు గురిచేసిందన్నారు. ఆ పేద వాళ్లకు బిల్లులు చెల్లించేలా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. అలాగే వైసీపీ ప్రభుత్వం ఇచ్చిన జగనన్న కాలనీలోని గృహ నిర్మాణాలకు సైతం కూటమి ప్రభుత్వం బిల్లులు చెల్లించటమే తమ చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు. పొన్నూరు పురపాలక సంఘంలో మురుగు కాల్వల సిల్ట్ తొలగింపు పేరుతో లక్షలాది నిధులను వైసీపీ పాలకులు దోచుకున్నారన్నారు. టిడ్కో ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో కూడా అవకతవకలు జరిగాయని ఆరోపించారు. సమస్యల పరిష్కారానికి రూ.30 కోట్ల వ్యయం ఖర్చుఅవుతుందని, మొదటి దశగా రూ.10 కోట్ల వ్యయంతో రహదారులు, డ్రెయిన్ల నిర్మాణానికి అనుమతులు కోరామన్నారు. అలాగే కేంద్ర ప్రభుత్వ అమృత స్కీమ్ ద్వారా రూ.17కోట్ల వ్యయంతో ఇంటింటికి కుళాయిల ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. నిడుబ్రోలు, టిడ్కో ఇళ్ల సమీపంలో ఒకటి, పొన్నూరు పట్టణంలో మరోచోట మూడు, ఓవర్‌హెడ్ ట్యాంక్‌ల నిర్మాణం చేపడతామన్నారు. కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ సూచనలతో రూ.200కోట్ల వ్యయంతో పట్టణ సమగ్రాభివృద్ధి ప్రణాళిక ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్ బాబు, పరిశీలకులు మన్నవ సుబ్బారావు, జనసేన సమన్వయకర్త వడ్రాణం మార్కండేయబాబు, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

● చేబ్రోలు: ప్రజా సంక్షేమ పాలనే ప్రభుత్వ ధ్యేయం అని చేబ్రోలు టీడీపీ అధ్యక్షుడు షైలా వెంకటరామరాజు అన్నారు. శుక్రవారం చేబ్రోలులో ఇంది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చేబ్రోలులో పర్యటించి ఇంటింటికి వెళ్లి గత వంద రోజులో ప్రభుత్వం చేసిన పనులపై ముద్రించిన కరపత్రాలను పంచిపెట్టారు. కార్యక్రమంలో పలువురు కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

● తెనాలి రూరల్: మొదటి వంద రోజుల్లోనే ఇది మంచి ప్రభుత్వమని కూటమి ప్రభుత్వం అందరిలో ఆనందం నింపిందని రాష్ట్ర వాణిజ్య అధికార ప్రతినిధి ఈదర వెంకటపూర్ణచంద్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఒకటి, రెండు వార్డులలో ప్రభుత్వం అందించిన సంక్షేమం, అభివృద్ధి గురించి కూటమి శ్రేణులతో కలిసి కరపత్రాలను పంపిణీచేసి, వారి అభిప్రాయాలను సేకరించారు. అదేవిధంగా పట్టణంలోని 31వ వార్డులో ఆ వార్డు కౌన్సిలర్ మానసరెడ్డి, కూటమి మహిళా నాయకులు కరపత్రాలను పంపిణీ చేశార. కార్యక్రమంలో కన్నెగంటి మురళీకృష్ణ, ఈదర పూర్ణచంద్, కాకుమాను సత్యనారాయణ, రామ్మోహన్‌రావు, మేమూరు గౌతమ్, ఈదర రాజమల్లు, లక్ష్మి వెంకటేశ్వరరావు, సతీష్‌రెడ్డి పలువురు పలువురు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

● కొల్లిపర: రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పెట్టుకుని పరిపాలన కొనసాగిస్తున్నట్లు దుగ్గిరాల మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ వంగా సాంబిరెడ్డి అన్నారు. శుక్రవారం కూటమి ప్రభుత్వం వంద రోజులు పరిపాలనలో భాగంగా అధికారులు, నాయకులు మండలంలోని గ్రామాల్లో ఇది మంచి ప్రభుత్వం అని ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో విజయలక్ష్మి, పరిపాలనాధికారి చంద్రమోహన్, ఈవోపీఆర్‌డీ పూర్ణశంకరరావు, ఎఎస్‌వో మనోహర్‌రెడ్డి, ఎపీఎం ప్రియదర్శిని, టీడీపీ మండల అధ్యక్షుడు భీమవరపు చినకోటిరెడ్డి, మాజీ ఎంపీటీసీ భీమవరపు కమల, సచివాలయం సిబ్బంది, వివిధ గ్రామాల కూటమి నాయకులు పాల్గొన్నారు.



తెనాలిలో కరపత్రాలు అందిస్తున్న ఈదర వెంకటపూర్ణచంద్



కొల్లిపరలో కరపత్రాలను పంపిణీ చేస్తున్న అధికారులు, నాయకులు

రేపు సొసైటీ ఖాతాదారుల సర్వసభ్య సమావేశం
● ది కాకతీయ కో ఆపరేటివ్ సొసైటీ చైర్మన్ లక్ష్మీ కాంతారావు

తెనాలి, మారీసుపేట సెప్టెంబరు 20: ది కాకతీయ కో ఆపరేటివ్ సొసైటీ తెనాలి ఖాతాదారుల సర్వసభ్య సమావేశాన్ని 22వ తేదీ, ఆదివారం నిర్వహిస్తామని చైర్మన్ దావులూరి లక్ష్మీ కాంతారావు తెలిపారు. స్థానిక కొత్తపేటలోని ది కాకతీయ కో ఆపరేటివ్ సొసైటీ ప్రధాన కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో సొసైటీ చైర్మన్ దావులూరి లక్ష్మీ కాంతారావు మాట్లాడుతూ తమ ఖాతాదారుల సర్వసభ్య సమావేశాన్ని ఈ నెల 22వ తేదీన ఎన్జీవో కల్యాణ మండపంలో నిర్వహిస్తామని తెలిపారు. ప్రధాన శాఖను 2001 ప్రారంభించి నేడు 9 బ్రాంచీలుగా విస్తరించామని, ఖాతాదారులకు మెరుగైన సేవలు అందిస్తున్నామని తెలిపారు. ఈ 2024 సంవత్సరానికి 533కోట్ల వ్యాపారం చేసి 2కోట్ల 90 లక్షల లాభాలు సాధించామని తెలిపారు. ప్రధానంగా తమ బ్యాంకులో మార్టిగేజ్ లోనులు, గోల్డ్ లోనులు, పర్సనల్ లోనులు తక్కువ వడ్డీకే ఖాతాదారులకు అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్‌లు వేదాంతం సుబ్రహ్మణ్యశాస్త్రి, దావులూరి చక్రధర్ చౌదరి, షేక్ ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

తిరుమల లడ్డును అపవిత్రం చేసిన వైసీపీ
● గణేష్‌యూత్ కన్వీనర్ వీరవల్లి మురళి

తెనాలి రూరల్, సెప్టెంబరు 20: తిరుమల వెంకటేశ్వరస్వామివారి పవిత్రతను దెబ్బతీసేలా లడ్డూ ప్రసాదాన్ని జంతువుల కొవ్వుతో తయారు చేయించి వైసీపీ ప్రభుత్వం భక్తుల మనోభావాలతో చెలగాటమాడారని గణేష్ యూత్ కన్వీనర్ టీడీపీ సీనియర్ నేత వీరవల్లి మురళి శుక్రవారం ఓ ప్రకటనలో ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ జగన్‌మోహన్‌రెడ్డి పాలన యావత్తు దేశ ప్రజలను విస్మయానికి గురిచేసిందని విమర్శించారు. తిరుమల లడ్డు ప్రసాదంలో జంతువుల కొవ్వు వినియోగించారని వచ్చిన ల్యాబ్‌రిపోర్టు నివేదికపై స్పందిస్తూ.. లడ్డుప్రసాదం తయారీలో అధికార యంత్రాంగం బాధ్యతగా వ్యవహరించాల్సి ఉందన్నారు. ముఖ్యమంత్రిగా అప్పటి జగన్‌మోహన్‌రెడ్డి అవినీతి అక్రమాలకు ఇచ్చిన ప్రాధాన్యత తిరుమల శ్రీవారి భక్తులకు ఇవ్వలేకపోయారని మండిపడ్డారు. ప్రసాదాన్ని అపవిత్రం చేసిన కారకులైన అప్పటిపాలకవర్గం, అధికార యంత్రాంగంపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుని స్వామివారి పవిత్రతను కాపాడాలని కూటమి ప్రభుత్వాన్ని వీరవల్లి మురళి డిమాండ్ చేశారు.

టీటీడీలో గత ప్రభుత్వ అక్రమాలపై విచారణ చేయాలి

తెనాలి అర్బన్, సెప్టెంబరు 20: టీటీడీలో గత ప్రభుత్వ హయాంలో జరిగిన అక్రమాలపై సమగ్ర విచారణ జరిపించాలని జిల్లా అధికార ప్రతినిధి టి.అనంతాచార్యులు డిమాండ్ చేశారు. శుక్రవారం తెనాలిలో విలేకరులతో మాట్లాడుతూ, భక్తులు ఎంతో పవిత్రంగా భావించే లడ్డూ ప్రసాదంలో జంతువుల అవశేషాలు ఉండటం దారుణమన్నారు. భక్తుల మనోభావాలను గాయపరిచే వారిని కఠినంగా శిక్షించాలన్నారు. గత ప్రభుత్వం అరాచక పాలనకు టీటీడీని కూడా వదలకపోవడంతో పాటు ఎన్నో అంశాలు వెలుగులోకి వస్తున్నాయని చెప్పారు. అక్రమాలకు పాల్పడిన ప్రతి ఒక్కరిని శిక్షించి భవిష్యత్తులో పునరావృతం కాకుండా చూడాలని కోరారు. పార్టీ నాయకులు అడపా సంపత్‌రాయుడు, కుశల్‌రాజ్ జైన్, రఘు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి రవి

విద్యార్థులు క్రీడలపై ఆసక్తి చూపాలి
● ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి రవి

కొల్లిపర, సెప్టెంబరు 20: విద్యార్థులు విద్యతో పాటు క్రీడలపై ఆసక్తి చూపాలని ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి ఎం.రవి అన్నారు. గురువారం మండల పరిధిలో తూములూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మండల స్థాయి క్రీడా పోటీల ముగింపు సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. సమావేశానికి ప్రధానోపాధ్యాయురాలు జయరత్నరాణి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ విద్యార్థులు విజయం కోసం కృషి చేస్తే క్రీడల్లో, విద్యలో ఉన్నత స్థాయికి ఎదగటానికి అవకాశం ఉందన్నారు. క్రీడలవలన శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసం కూడా పొందవచ్చునన్నారు. క్రీడలతో కూడిన విద్యతో సమాజంలో మంచి గుర్తింపు వస్తుందన్నారు. విద్యార్థులు పోటీతత్వాన్ని అలవర్చుకోవాలన్నారు. సమావేశంలో ఎస్‌జీఎఫ్ మండల కార్యదర్శి సూర్యప్రకాశరావు, గ్రామ పెద్దలు మర్రెడ్డి బ్రహ్మారెడ్డి, కొండా కిశోర్‌రెడ్డి, వివిధ పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

తాళాలు వేసిన ఇంట్లో చోరీ

పొన్నూరు టౌన్, సెప్టెంబరు 20: పొన్నూరు పట్టణంలోని విద్యానగర్‌లో తాళంవేసి ఉన్న ఇంటిలో చోరీ జరిగిన సంఘటన శుక్రవారం వెలుగు చూసింది. అర్బన్ పోలీసుల కథనం ప్రకారం విద్యానగర్‌కు చెందిన అత్యాల శేషారత్నం అనే మహిళా ఇటీవలే ఇంటికి తాళంవేసి ఊరు వెళ్లింది. శుక్రవారం కుటుంబ సభ్యులతో సహా ఇంటికి వచ్చిన శేషరత్నంకు ఇంటి తలుపులు పగలగొట్టి చోరీ జరిగినట్లు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. శేషరత్నం గృహంలో 5 సవర్ల బంగారం, 50 వేల నగదు చోరీకి గురైనటట్లు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనిపై కేసు నమోదు చేసి అర్బన్ పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

అక్టోబరు 21న అష్టావధానం

పొన్నూరు టౌన్, సెప్టెంబరు 20: బ్రాహ్మణ మహాసభ ఆధ్వర్యంలో అక్టోబరు 21వ తేదీన పొన్నూరు శంకర మఠంలో అష్టావధాన కార్యక్రమం నిర్వహిస్తునట్లు బ్రాహ్మణ మహాసభ మాజీ అధ్యక్షుడు పులిపాక వెంకట సత్యసాయి వర ప్రసాద్ తెలిపారు. శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో నాయకులు మాట్లాడుతూ తెలుగు బాషపై మమకారంతో ఈ అష్టావధాన కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. విద్యార్థులకు విద్యావంతులకు ఈ అష్టావధానం పరిచయం చేయాలనే సంకల్పంతో చెప్పట్టినట్లు చెప్పారు. అద్దంకి పట్టణానికి చెందిన అవధాని నారాయణం బాల సుబ్రహ్మణ్యం ఈ కార్యక్రమం నిర్వహిస్తారన్నారు. సమావేశంలో విశ్రాంత తెలుగు పండితులు నాగలింగం హరిహరపంత్, ఎం.కృష్ణకిషోర్ తదితరులు పాల్గొన్నారు.



అక్కినేని చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న దిలీప్‌రాజా తదితరులు

అక్కినేనికి ఘన నివాళి

తెనాలి అర్బన్, సెప్టెంబరు 20: నటించిన ప్రతి పాత్రకు ప్రాణం పోసిన మహానటుడు అక్కినేని నాగేశ్వరరావు అని సినీ దర్శకుడు దిలీప్‌రాజా చెప్పారు. సుల్తానాబాద్‌లోని కల్యాణ మండపంలో శుక్రవారం అక్కినేని శత జయంతి పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మహానటుడు పేరిట పోస్టల్ స్టాంపు విడుదల చేయాలని ఈ మేరకు ఏపీ మా తీర్మానం చేసి భారత ప్రభుత్వానికి పంపుతామన్నారు. నటనలో అక్కినేని ఒక విశ్వ విద్యాలయమని, దేవదాసు, ప్రేమాభిషేకం, మాయబజారు వంటి సినిమాలు తెలుగు చలన చిత్ర సీమలో రికార్డు నెలకొల్పాయని చెప్పారు. అన్ని పాత్రలకు న్యాయం చేయడం వల్లనే ఆయనకు ఎన్నో అవార్డులు వరించాయని చెప్పారు. కార్యక్రమంలో వెలగా సుభాష్ చంద్రబోస్, రత్నాకర్, ప్రసాద్, సురేష్, బెల్లంకొండ వెంకట్, రమణయ్య, బసవయ్య పాల్గొన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న ఆదాయపన్ను ప్రిన్సిపల్ కమిషనర్ సునీత

ఆదాయ పన్ను చట్టంపై వ్యాపారులకు అవగాహన

తెనాలి అర్బన్, సెప్టెంబరు 20: చాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో ఆదాయ పన్ను చట్టంపై వ్యాపారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. బోసురోడ్డులోని శ్రీవాసవీ ఆలయ ప్రాంగణంలో శుక్రవారం జరిగిన సదస్సులో ఇటీవల చట్టంలో చేసిన మార్పులు, చేర్పులపై ఇన్‌కంటాక్స్ ప్రిన్సిపల్ కమిషనర్ బి.సునీత, అడిషనర్ కమిషనర్ సుప్రియరావు అవగాహన కల్పించారు. ప్రభుత్వానికి ఆదాయం ఆర్జించి పెట్టే ఆదాయపన్ను చెల్లించే విధానంలో వ్యాపారులు కూలంకషమైన అవగాహన పొందాలన్నారు. సక్రమంగా పన్ను చెల్లిస్తే దేశాభివృద్ధిలో భాగస్వాములవుతారని పేర్కొన్నారు. చాంబర్ కార్యదర్శులు రావూరి సుబ్బారావు, పుప్పల వరదరాజులు, మాలేపాటి వేణు, భాస్కరుని శ్రీనివాసరావు, తోటకూర రమణరావు తదితరులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం

తెనాలి, మారీసుపేట సెప్టెంబరు 20: వృద్ధాశ్రమంలోని వృద్ధులకు అన్నదాన కార్యక్రమాన్ని శ్రీవెంకటేశ్వర యోగ సేవా కేంద్రం సభ్యులు నిర్వహించారు. గాంధీనగర్‌లోని షిరిడి సాయి వృద్ధాశ్రమంలో శుక్రవారం ఎస్‌వీ యోగా సభ్యుడు వేపూరి తేజసాయి నరసింహ పుట్టినరోజు సందర్భంగా వారి తల్లిదండ్రులు వేపూరి వేణుగోపాల్, అనూష దంపతులు, కుటుంబ సభ్యుల సహకారంతో ఆశ్రమంలోని వృద్ధులకు పండ్లను పంపిణీ చేసి, అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఎస్‌వీ యోగా కన్వీనర్ ముద్దాభక్తుని రమణయ్య, ఆశ్రమ నిర్వాహకులు సత్యనారాయణ, సునీత పాల్గొన్నారు.



దెబ్బతిన్న పంటలను పరిశీలిస్తున్న రైతు సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు వి.కృష్ణయ్య, కె. ప్రభాకర్‌రెడ్డి తదితరులు

నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి
● రైతు సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కృష్ణయ్య, ప్రభాకర్‌రెడ్డి

తెనాలి రూరల్, సెప్టెంబరు 20: భారీ వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని రైతు సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు వి.కృష్ణయ్య, కె.ప్రభాకర్‌రెడ్డిలు డిమాండ్ చేశారు. శుక్రవారం వెంకటకృష్ణాపురం, హాఫ్‌పేట గ్రామాల పరిధిలో భారీ వర్షాలకు దెబ్బతిన్న వరిపైర్లను వారు క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతుల నుంచి నష్టం వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ ఎన్నో ఆశలతో రైతులు ఖరీఫ్ సాగు ప్రారంభించారన్నారు. వర్షాల కారణంగా వెద పద్ధతిలో రెండుసార్లు విత్తనాలు పెట్టాల్సి వచ్చిందన్నారు. అనంతరం కురిసిన భారీ వర్షానికి పంట పొలాలు నిండి పైర్లు మునకేయడంతోపాటు డ్రెయిన్ కట్టతెగి ఆ నీరు కూడా పంట పొలాల్లో చేరి రైతుల కష్టాన్ని ముంచేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎకరాకు రూ.35వేలు నుంచి రూ.40వేలు మేర నష్టపోయామని రైతులు తమ దృష్టికి తెచ్చి ఆవేదన వ్యక్తం చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం నష్టపోయిన రైతులను ఆదుకుంటామని చెబుతున్న మాటల్లో చిత్తశుద్ధి ఉన్నట్లు కనిపించడంలేదన్నారు. నష్టపోయిన రైతుల వివరాలను రైతుసేవా కేంద్రాల్లో నమోదు చేసుకోవాలని హడావిడిగా గడువు ప్రకటించిందని ఆరోపించారు. పంట నమోదుతో నిమిత్తం లేకుండా క్షేత్రస్థాయిలో నష్టపోయిన ప్రతి రైతుకు వరికి రూ.25వేలు, లంకగ్రామాల్లో వాణిజ్య పంటలు నష్టపోయిన రైతులకు రూ.50వేలు వంతున పరిహారం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు జొన్నా శివశంకరరావు, కార్యదర్శి కె.అజయ్‌కుమార్, ఉపాధ్యక్షుడు ఎం.శివసాంబిరెడ్డి, వ్యవసాయకార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు జెట్టి బాలరాజు, కౌలు రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు ఎం.నాగమల్లేశ్వరరావు, సీఐటీయూ నాయకులు శివాజి, అప్పిరెడ్డి పలువురు రైతులు పాల్గొన్నారు.

జాబ్ మేళాలో 58మంది ఎంపిక

చేబ్రోలు, సెప్టెంబరు 20: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళాలో 58మంది ఉద్యోగాలకు ఎంపికైనట్లు చేబ్రోలు డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.శ్రీదేవి తెలిపారు. శుక్రవారం జిల్లా ఉపాధి కార్యాలయంలో సిడాప్, చేబ్రోలు డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో జాబ్ మేళా జరిగింది. 108 మంది అభ్యర్థులు హాజరు కాగా, టెక్బియం, ఫెయిర్‌డీల్, క్యాప్‌స్టన్, ఎస్‌బీఐ కార్డులు, ఫ్లిప్‌కార్ట్ సంస్థల ప్రతినిధులు ఎంపికలకు హాజరై 58మంది అభ్యర్థులను ఉద్యోగాలకు ఎంపిక చేశారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఏ రామకృష్ణరావు, జిల్లా ప్లేస్‌మెంట్ అధికారి పి.ఈశ్వరరావు, స్కిల్ హబ్ సమన్వయకర్త హనుమంతరావు, రామ్‌చంద్ తదితరులు పాల్గొన్నారు.

కత్తి పద్మారావుకు మన కాలపు జాషువా పురస్కారం

తెనాలి అర్బన్, సెప్టెంబరు 20: దళిత మహాసభ వ్యవస్థాపకులు కత్తి పద్మారావుకు మన కాలపు జాషువా పురస్కారం ప్రదానం చేయనున్నట్లు అంబేద్కర్ సేవా ట్రస్ట్ అధ్యక్షుడు అబ్రహం లింకన్ తెలిపారు. శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ, ఈ నెల 22న పురస్కార ప్రదానం జరుగుతుందన్నారు. జాషువా జయంతి పురస్కరించుకుని పొన్నూరు లుంబినివనంలో నిర్వహించే కార్యక్రమానికి అంబేద్కర్ యువజన సంఘాల సభ్యులు, అభిమానులు తరలి రావాలని కోరారు. ఖమ్మం జాషువా సాహిత్యవేదిక పద్మారావు సాహిత్య ప్రతిభను గుర్తించి ఈ పురస్కారం అందిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో సందీప్, దాసు, ఎజ్రా, రవీంద్ర, చిట్టిబాబు పాల్గొన్నారు.

రేపు క్రికెట్ టీ-20 జట్టు ఎంపిక

తెనాలి అర్బన్, సెప్టెంబరు 20: ఏపీ టీ-20 క్రికెట్ జట్టు ఎంపిక ఈ నెల 22న తెనాలి చెంచుపేటలోని ఆర్‌పీఎం క్లబ్‌లో నిర్వహించనున్నారు. యువ క్రికెట్ అకాడమీ ఆధ్వర్యంలో జట్టును ఎంపికచేసి అక్టోబరు 8 నుంచి 12 వరకు గోవాలో జరిగే నేషనల్ క్యాష్ ప్రైజ్ చాంపియన్‌షిప్‌లో పాల్గొంటుందని క్రికెట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి భాస్కర్ గౌడ్ తెలిపారు. ఎంపికలో పాల్గొనే వారు ఆధార్, పాన్‌కార్డు తీసుకుని తెల్ల దుస్తులు ధరించి రావాలని, వివరాలకు 7989215572లో సంప్రదించాలని తెలిపారు.



క్రీడలను ప్రారంభిస్తున్న ఉపాధ్యాయులు

సెకండరీ పాఠశాలల ఆటల పోటీలు ప్రారంభం

తెనాలి అర్బన్, సెప్టెంబరు 20: ఐతానగర్‌లోని ఎస్‌ఎస్‌ఎం హైస్కూల్‌లో సెకండరీ స్కూల్స్ విద్యార్థుల ఆటల పోటీలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. నియోజకవర్గ స్థాయిలో అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించారు. పలు పాఠశాలల నుంచి 250మంది విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారు. రన్నింగ్, షాట్‌పుట్, డిస్కస్‌త్రో వంటి పలు క్రీడల్లో విద్యార్థులు పాల్గొన్నారు. శనివారం వాలీబాల్, ఖోఖో, కబడ్డీ, చెస్, బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహిస్తారు. కో-ఆర్డినేటర్ శ్రీనివాసరావు, నాగిరెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయుడు పర్యవేక్షించారు.